జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP | సంపుటి : 1 సంచిక: 122 | గురువారం 25 సెప్టెంబరు – 2025 పేజీలు : 8 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## కృష్ణా జలాల వాటా వివాదం:

# రేవంత్, ఉత్తమ్‌పై హరీష్ రావు తీవ్ర విమర్శలు!

(సందేశం టైమ్స్): కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. "హంతకుడే సంతాప సభ పెట్టినట్లుగా కాంగ్రెస్ పార్టీ తీరు ఉంది" అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో రాష్ట్రానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిందని, ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పత్రికా ప్రకటనలు ఇవ్వడం విడ్డూరంగా ఉందని అన్నారు. కృష్ణా నది జలాల వాటాపై గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చే సమయంలో కాంగ్రెస్ నాయకులు ఎక్కడ ఉన్నారని, వారు ఏనాడూ రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడలేదని హరీశ్ రావు విమర్శించారు. కృష్ణా జలాల వాటా విషయంలో కేంద్రంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు కూడా తెలంగాణకు అన్యాయం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ తమ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి బీఆర్ఎస్ పై ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు.




మిగతా 2లో...

## మైనింగ్ రంగంలో సంస్కరణలు తీసుకొస్తున్నాం: కిషన్ రెడ్డి



(సందేశం టైమ్స్): మైనింగ్ రంగంలో సంస్కరణలను తీసుకొస్తున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ప్రపంచ దేశాలన్నీ క్రిటికల్ మినరల్స్ కోసం పోటీ పడుతున్నాయని తెలిపారు. సెల్ ఫోన్ నుంచి స్పేస్ టెక్నాలజీ వరకు, అగ్రికల్చర్ నుంచి ఎలక్ట్రిక్ వెహికల్స్ వరకు వీటికి డిమాండ్ ఉందని అన్నారు. రూ. 32,000 కోట్లతో నేషనల్ మినరల్ క్రిటికల్ మిషన్ ను ప్రారంభించామని పేర్కొన్నారు. స్క్రాప్ నుంచి మినరల్స్ ను తీసే ప్రయత్నం జరుగుతోందని వెల్లడించారు.

# బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు..



హైదరాబాద్:(సందేశం టైమ్స్) తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. పత్రికల్లో ప్రచురితమైన కథనాల ఆధారంగా పిటిషన్ ఎలా దాఖలు చేస్తారని పిటిషనర్లపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం చట్టవిరుద్ధమని ఆరోపిస్తూ మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవపూర్ గ్రామానికి చెందిన మాధవరెడ్డి, సిద్దిపేట జిల్లా చిన్నకోడూరుకు చెందిన జలపల్లి మల్లవ్వలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285ఏ ప్రకారం రిజర్వేషన్లు కల్పించి, ఆ మేరకు ఎన్నికలు నిర్వహించేలా ఆదేశించాలని వారు కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం, పిటిషన్ వేయడానికి గల ఆధారాలేమిటని ప్రశ్నించింది. పిటిషనర్ అర్హతను కూడా ప్రశ్నించింది. కేవలం మీడియా వార్తల ఆధారంగా పిటిషన్లు వేయడం సరికాదని పేర్కొంది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం పత్రికా వార్తలను పరిగణనలోకి తీసుకోలేమని స్పష్టం చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పించడంతో పాటు, అదే సమయంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్లు ఆరోపించారు. దీని ద్వారా ఎన్నికల ప్రక్రియను, స్ఫూర్తిని దెబ్బతీసేలా రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందని వారు వాదించారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే 50 శాతం పరిమితిని దాటుతుందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని వారు పేర్కొన్నారు. కావున, పాత విధానంలోనే ఎన్నికలు నిర్వహించేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు.

# తెలంగాణకు భారీ వర్ష సూచన



హైదరాబాద్:(సందేశం టైమ్స్) అల్ప పీడనాల ప్రభావంతో తెలంగాణలో ఈ నెల 30వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం కొనసాగుతున్న అల్పపీడనం 12 గంటల్లో బలహీనపడే అవకాశం ఉందని పేర్కొంది.. గురువారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, అది ఈనెల 26 నాటికి వాయుగుండంగా మారనుందని వాతావరణకేంద్రం వెల్లడించింది. తదుపరి ఈ వాయుగుండం దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర కోస్తా తీర ప్రాంతంలో ఈనెల 27న తీరం దాటే అవకాశం ఉంది.

## సామాజిక తెలంగాణ కోసం పని చేద్దాం: కవిత



హైదరాబాద్:(సందేశం టైమ్స్) సామాజిక తెలంగాణ కోసం పని చేసేవారిని ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఈరోజు ఆమె మాట్లాడుతూ%ఔ% తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు మనమందరం ఐక్యంగా పోరాడి విజయం సాధించామని గుర్తు చేశారు. తదుపరి లక్ష్యమైన సామాజిక తెలంగాణను సాధించే దిశగా మనమందరం కలిసి ముందుకు సాగుదామని ఆమె పిలుపునిచ్చారు. ఆత్మగౌరవంతో కూడిన తెలంగాణ కోసం పాటుపడదామని కవిత అన్నారు. పునరేకీకరణ కోసం ఐక్యంగా పోరాటం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పేదల పక్షాన నిలబడి తాము పోరాడుతామని ఆమె స్పష్టం చేశారు. సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని ముందుకు వచ్చిన రంగారెడ్డి జిల్లావాసులను ఆమె సాదరంగా ఆహ్వానించారు. జాగృతిలో ఇదివరకే ఉన్న నాయకత్వంతో పాటు, కొత్తగా చేరుతున్న వారికి కూడా సముచిత స్థానం కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ ప్రాంతంతో సహా నగరంలోని హైడ్రా బాధితులైన పేదల తరపున తాము పోరాడుతామని ఆమె తెలిపారు. భవిష్యత్తులో కూడా పేద ప్రజల కోసం తమ పోరాటం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు.

## రాజకీయ ప్రమేయం లేకుండా ఇందిరమ్మ ఇళ్ళు: మంత్రి శ్రీనివాసరెడ్డి



మిగతా 2లో...

## ప్రభుత్వ అధికారి అవినీతి..

# రూ. 2 కోట్లకు పైగా నగదు పట్టివేత



(సందేశం టైమ్స్): ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూనే అక్రమాలకు పాల్పడిన ఒక అధికారి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. విద్యుత్ శాఖలో ఏడీఈ (అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్)గా పనిచేస్తున్న ఇరుగు అంబేద్కర్‌పై ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) జరిపిన విచారణలో దిగ్భ్రాంతికరమైన విషయాలు బయటపడ్డాయి. అంబేద్కర్ రెండు సంవత్సరాల క్రితం అంతార్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ఒక ప్రైవేట్ సంస్థను స్థాపించి, దానికి డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నాడని ఏసీబీ విచారణలో తేలింది. ప్రభుత్వ అధికారిగా ఉంటూ ప్రైవేట్ వ్యాపారం చేయడం నిబంధనలకు విరుద్ధం. ఈ కంపెనీలో ఉద్యోగుల బంధువులు, స్నేహితులు కూడా ఆయనకు బినామీలుగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

**రికార్డు స్థాయిలో అక్రమాస్తులు**

అంబేద్కర్‌కు చెందిన అక్రమాస్తులను గుర్తించే క్రమంలో ఏసీబీ అధికారులు నిర్వహించిన తనిఖీలలో కొన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అతని బినామీ అయిన సతీశ్ ఇంట్లో జరిపిన సోదాల్లో రూ. 2.18 కోట్లు నగదు లభ్యమైంది. ఇంత పెద్ద మొత్తంలో నగదు దొరకడం చూసి ఏసీబీ అధికారులే ఆశ్చర్యపోయారు. ఈ డబ్బు అంబేద్కర్‌కు చెందినదేనని అధికారులు ధృవీకరించారు.

**అవినీతి పాఠాలు**

అంతేకాకుండా, దర్యాప్తులో భాగంగా తన కింది స్థాయి ఉద్యోగులకు అంబేద్కర్ తరచూ అవినీతి మార్గాలను బోధించేవాడని కూడా తేలింది. హైదరాబాద్ నగరంలో మరియు దాని శివారు ప్రాంతాలలో అతనికి ఉన్న అక్రమాస్తులను కూడా ఏసీబీ గుర్తించింది.

# అందరూ అలాగే అనుకోవడంతో కేసీఆర్ సీఎం కాలేకపోయారు: కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 24(సందేశం టైమ్స్) : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం చేజిక్కించుకోకపోవడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలంతా స్థానికంగా ఉన్న తమ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడిపోయినా.. కేసీఆర్ మాత్రం మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని అనుకున్నారని తెలిపారు. అయితే, అందరూ అలాగే అనుకోవడంతో కేసీఆర్ సీఎం కాలేకపోయారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బంగారుపల్లెంలో పెట్టి ఇచ్చిన తెలంగాణను కాంగ్రెస్ నేతలు ఆగమాగం చేశారని మండిపడ్డారు.

మిగతా 2లో...



# కృష్ణా జలాల వాటా వివాదం:

## రేవంత్, ఉత్తమ్‌పై హరీష్ రావు తీవ్ర విమర్శలు!

తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, కేవలం రాజకీయ లబ్ది కోసమే ఈ సమస్యను వాడుకుంటోందని హరీశ్ రావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే కృష్ణా జలాల సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే బీఆర్‌ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతుందని హెచ్చరించారు. కృష్ణా జలాల విషయంలో బీఆర్‌ఎస్ ఎప్పుడూ తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం కృష్ణా జలాల్లో తమ వాటాను న్యాయబద్ధంగా పెంచాలని డిమాండ్ చేస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ట్రిబ్యునల్ విచారణకు హాజరై వాదనలను బలోపేతం చేస్తానని ప్రకటించారు. తెలంగాణకు 71% కృష్ణా పరీవాహక ప్రాంతం ఉన్నందున, ఆ మేరకు నీటి వాటా లభించాలని న్యాయ నిపుణులు వాదిస్తున్నారు.

మరోవైపు, గత పదేళ్లుగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృష్ణా జలాల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, దీనివల్ల రాష్ట్రం తన వాటాను కోల్పోయిందని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. గతంలో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయించడానికి అంగీకరించింది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని ఆరోపించారు.

ఈ వివాదంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కృష్ణా జలాల పునఃపంపిణీ కోసం కేంద్రం జారీ చేసిన నూతన మార్గదర్శకాల వల్ల తమకు నష్టం జరుగుతుందని ఏపీ పేర్కొంది. గతంలో కేటాయించిన వాటాలను మార్చవద్దని సుప్రీంకోర్టును కోరింది.

నది జలాల వివాద చట్టం 1956లోని సెక్షన్ 3 ప్రకారం, కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలా లేక ప్రస్తుత ట్రిబ్యునల్ కు అదనపు అధికారాలు ఇవ్వాలా అనే అంశంపై కేంద్రం న్యాయ సలహా తీసుకుంటోంది.

ఈ విధంగా, కృష్ణా జలాల వివాదం ఒకవైపు రాజకీయ పార్టీల మధ్య తీవ్ర విమర్శలకు, మరోవైపు ట్రిబ్యునల్ మరియు సుప్రీంకోర్టులో న్యాయ పోరాటానికి దారితీసింది. తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ చెబుతుండగా, బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పిదాలను ఇప్పుడు కాంగ్రెస్ సరిదిద్దుతోందని వాదనలు వినిపిస్తున్నాయి.

# వృద్దుల,దివ్యాంగుల,కిషోర బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలి

## మండల సమాఖ్య ఏపీఎం వంశీకృష్ణ



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 24సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లానారాయణఖేడ్ నియోజకవర్గంలో కల్హేర్ మండల పరిధిలోని మండల సమాఖ్య కార్యాలయంలో మండలం సమాఖ్య ఏపీఎం వంశీకృష్ణ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశం మండల సమాఖ్య ఏపీఎం వంశీకృష్ణ మాట్లాడుతూ.... మహిళా సంఘాల పై పలు అంశాలపై అవగాహన మరియు, ప్రతి మహిళ సంఘంలో చేరాలి అని, వృద్దుల సంఘాలు,దివ్యాంగుల సంఘాలు,కిషోర బాలికల సంఘాలు, బ్యాంకు రుణాలు, శ్రీనిధి రుణాలు ప్రతి మహిళ సంఘాలు సద్వినియోగం చేసుకోవాలి మండల సమాఖ్య ఏపీఎం వంశీకృష్ణ సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు, ఓబిలు, విఓఏలు, మండల సమాఖ్య సీసీలు, తదితరులుపాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆశీర్వాదం అందరిపై ఉండాలి

## మాజీ నల్ల పోచమ్మ డైరెక్టర్ దొంతుల దుర్గయ్య, ఆ ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు

సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 24దుర్గమ్మ తల్లి ఆశీర్వాదం ప్రజలందరికీ ఉండాలని తునికి నల్ల పోచమ్మ మాజీ డైరెక్టర్ దొంతుల దుర్గయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ దొంతుల రాజులు అన్నారు. కౌడిపల్లి మండలం వెంకటాపూర్ (ఆర్) గ్రామంలో బుధవారం శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తొమ్మిది రోజులపాటు దుర్గామాత వివిధ అలంకరణలతో దర్శనమిస్తూ పూజలు అందుకుంటుంది. ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం తో పాటు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. తొమ్మిది రోజులు పూజలు అందుకున్న దుర్గామాతను చివరి రోజు నిమజ్జనం ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి



ఏటా దుర్గామాతను నిలుపుతూ గ్రామంలో నియమనిష్టలతో ఉంటూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గుప్తా, నరసింహారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నరసింహులు ముదిరాజ్, టిల్లు రెడ్డి, మహమ్మద్ భాష, గొల్ల నాగరాజు, చిత్తం రెడ్డి, మల్లేశంఉన్నారు.

# అందరూ అలాగే అనుకోవడంతో

## కేసీఆర్ సీఎం కాలేకపోయారు: కేటీఆర్


దేవుని పేరు చెప్పి ఓట్లు వేసుకోవడం ఒక్కటే బీజేపీకి తెలుసన్న కేటీఆర్.. దేవుని పేరు చెప్పారనే కరీంనగర్ ఎంపీగా బీజేపీ అభ్యర్థిని గెలిపించారని అన్నారు. కాంగ్రెస్ దొంగ మాటలు హైదరాబాద్ ప్రజలు నమ్మలేదని.. కానీ ఊళ్లలో నమ్మి మోసపోయారని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

కాగా, ఇవాళ(బుధవారం) కరీంనగర్ కు చెందిన ప్రముఖ డాక్టర్ దంపతులు రోహిత్ రెడ్డి, గౌతమి రెడ్డిని కేటీఆర్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్లో వారిద్దరికీ గులాబీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. 'కరీంనగర్ లో ఒక్క బడి తేలేదు.. కనీసం గుడి కూడా తేలేదు. అయినా కరీంనగర్ వాళ్లు బీజేపీకే ఓటు వేస్తున్నారు.

బీజేపీ మోసం రాముడికి కూడా అర్థం అయింది. అందుకే అయోధ్యలో బీజేపీని ఓడగొట్టారు. కానీ కరీంనగర్ లో మాత్రం బీజేపీనే గెలిపిస్తున్నారు' అని కేటీఆర్ అన్నారు. అవసరం లేకున్నా వేసిన జీఎస్టీని ఎత్తేసి కేంద్రం పండుగ చేసుకోండి అంటుంది. మోదీ ఇచ్చిన పదిహేను లక్షలు హామీ ఏమయ్యింది? అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

# సింగూరు ప్రాజెక్టులో

## వరద ఉధృతి అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరికలు



సందేశం టైమ్స్: అందోల్ నియోజకవర్గం ప్రతినిధి 24సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లాలో ప్రధాన జల వనరులలో ఒకటైన సింగూరు ప్రాజెక్టుకి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరద నీరు భారీగా వచ్చిపడుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 16.617 టీఎంసిలు నీరు నిల్వగా, ప్రాజెక్టు యొక్క గరిష్ట నీటి సామర్థ్యం 29.917 టీఎంసులు.వరద ఉధృతి కారణంగా ప్రాజెక్టులోకి అనూహ్యంగా నీరు చేరుతుండటంతో, అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టులో కేవలం 16 టీఎంసుల వరకు మాత్రమే నీటిని నిల్వ ఉంచుతున్నారు. మిగిలిన నీటిని ఎనిమిది గేట్ల ద్వారా సుమారు 68,161 క్యూసెక్కుల వర్షపు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అలాగే, ఎడమ కాలువ ద్వారా 120 క్యూసెక్కుల నీటిని వ్యవసాయ అవసరాల కోసం వదులుతున్నారు.ఈ నేపథ్యంలో, మంజీరా నది పరివాహక ప్రాంతాల్లోని రైతులు, మత్స్యకారులు, గొర్రెల కాపరులు తదితరులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. మంజీరా నది వైపు వెళ్ళవద్దని స్పష్టంగా సూచించారు.పలు ప్రాంతాల్లో పంట పొలాలు నీట మునిగి రైతులకు నష్టం ఏర్పడింది. ఈ



పరిస్థితుల మధ్య, గోదావరి రిజర్వాయర్ మేనేజ్మెంట్ బోర్డు (GRMB) సభ్యులు సింగూరు ప్రాజెక్టును పరిశీలించి, ప్రాజెక్టు పరిసరాల్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలన్న సూచనలు చేశారు. ప్రాజెక్టు ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలుజారీచేశారు

# రాజకీయ ప్రమేయం లేకుండా

## ఇందిరమ్మ ఇళ్ళు: మంత్రి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం జిల్లా : ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్ళు కడితే, రాష్ట్ర విభజన తరువాత పది సంవత్సరాల పాలనలో ఉన్న బీఆర్ఎస్, తెలంగాణలో హౌసింగ్ డిపార్ట్మెంట్ అనేదే లేకుండా చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో ధనిక రాష్ట్రమైన తెలంగాణాలో 10 లక్షల ఇళ్లు కట్టాల్సి ఉందని, అయితే, కేసీఆర్ తీవ్ర నిర్లక్ష్యం చూపారని మంత్రి ఆరోపించారు. ఖమ్మం రూరల్ మండలం ఆరేంపులలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించి, ఇందిరమ్మ గృహాల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.కేవలం కమీషన్ కోసం ధనిక తెలంగాణా రాష్ట్రాన్ని దగా చేసి కేసీఆర్, కాళేశ్వరం కట్టారని మంత్రి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. 'కాళేశ్వరం ఫౌండేషన్ వేసింది, ప్రారంభించింది కేసీఆర్. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే కాళేశ్వరం కూలిపోయింది. ఎక్కడా అవినీతి జరగకుండా పేదవారికి ఇళ్లు ఇచ్చే విధంగా సంస్కరణలు తీసుకొచ్చాము. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చాము. ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చేటప్పుడు ప్రతిపక్ష నాయకులు హేళనగా మాట్లాడారు. గడిచిన పది సంవత్సరాల్లో ఆనాటి ప్రబుద్ధులు ఇళ్లు ఇస్తామని ఎన్నికలు ఎక్కడ ఉంటే అక్కడ గ్రాఫిక్స్ బొమ్మలు చూపించారు. ఆనాటి పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో మాయమాటలు చెప్పి కాలయాపన చేశారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మెట్రిక్ టన్నుల గోదాములను కట్టబోతున్నాం. 9 వేల 700 మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్ కి శంకుస్థాపన చేసాం. రాజకీయ ప్రమేయం లేకుండా ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తున్నాం.' అని మంత్రి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

# దుర్గమ్మ తల్లి దీవించమ్మ గ్రామాల్లో వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 24దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని భక్తులు నిష్ట పూజలతో అమ్మవారిని తొమ్మిది రోజులపాటు కొలుస్తారు. కౌడిపల్లి మండలం వెంకట్రావుపేటలో రైడింగ్ రైడర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాతను ఏర్పాటు చేశారు. ప్రతిరోజు అమ్మవారికి వివిధ అలంకరణలో పూజలు నిర్వహిస్తూ తీర్థప్రసాదాలు అందజేస్తారు.. 9వ రోజు నిమజ్జనం అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ ప్రతియత భక్తి శ్రద్ధలతో అమ్మవారిని కొలుస్తారు. అసోసియేషన్ అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షుడు ప్రవీణ్, వీరస్వామి, కిరణ్ తో పాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు వీర గౌడ్, మండల ఉపాధ్యక్షుడు కిరణ్ గౌడ్, యూత్ అధ్యక్షు పట్నం కృష్ణ, యూత్ నాయకులు మన్నె సురేష్, బి శ్రీను, నల్ల పోచమ్మ మాజీ డైరెక్టర్ దొంతుల దుర్గయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ దొంతుల రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ పాషా, సయ్యద్ నజీర్, షాదుల్లా, శ్రీకాంత్ఉన్నారు.



# సూర్యాపేట జిల్లాలో అక్టోబర్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం....

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట, సెప్టెంబర్ 24 :జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు అక్టోబర్ మొదటి వారంలోనే ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో 2025-26 ఖరీఫ్ ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం గ్రేడ్-ఏ ధాన్యం క్వింటాకు రూ.2,389, సాధారణ రకానికి రూ.2,369, సన్న రకానికి అదనంగా రూ.500 బోనస్ చెల్లించనున్నట్లు తెలిపారు.ఈ సంవత్సరం జిల్లాలో 10.30 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి రానుందని, అందులో 4.30 లక్షల మెట్రిక్ టన్నులను ప్రభుత్వ ఏజెన్సీలు కొనుగోలు చేస్తాయని వివరించారు. మిగతా ధాన్యం మిల్లర్లు, ట్రేడర్లు కొనుగోలు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా 336 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్లు, తూకం యంత్రాలు, గన్ని బ్యాగులు ముందే సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సీజన్‌కు 1.77 కోటి గన్ని బ్యాగులు అవసరమవుతాయని, ఇప్పటివరకు 43 లక్షల బ్యాగులు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, మిగిలిన వాటిని తక్షణమే సమకూర్చుకోవాలని సూచించారు.రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో పూర్తి సదుపాయాలు కల్పించాలని, గతంలో నిర్లక్ష్యం చేసిన కేంద్ర నిర్వాహకులకు ఈ సీజన్‌లో బాధ్యతలు ఇవ్వబోమని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలులో ఎవరు తప్పు చేస్తే క్రిమినల్ చర్యలు



తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.అలాగే, జిల్లాలో పత్తి కొనుగోలు సన్నద్ధతను కూడా సమీక్షించారు. ఈ సీజన్‌లో 83,927 క్వింటాళ్ల పత్తి రానుందని, క్వింటాలకు రూ.8,110 మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్లాట్ బుకింగ్ విధానంలో పత్తి కొనుగోలు షెడ్యూల్ సిద్ధం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో పౌరసరఫరాలు, వ్యవసాయం, మార్కెటింగ్, రవాణా, సహకార, లీగల్ మెట్రాలజీ, రైస్ మిల్లర్స్ సంఘం తదితర శాఖల అధికారులుపాల్గొన్నారు.

# తెలంగాణ సికిలిగర్ సంఘం ఆధ్వర్యంలో నిత్యం సేవా కార్యక్రమాలు





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 24సెప్టెంబర్ జహీరాబాద్ : గత నెల రోజులుగా ఎడతెరపి వానలు కురుస్తున్న నేపథ్యంలో తెలంగాణ సిక్కు సికలిగర్ సోదరులు భారీ వర్షానికి ఇల్లులు కూలిపోవడం, ఎండలో వరద ప్రవహించడం, కొందరి వైతే అక్కడక్కడ ఇల్లులు కూలిపోవడం జరిగింది ప్రమాదానికి గురయ్యారు, మరణించడం జరిగింది, అందులో జహీరాబాద్ వాసులు సిగిల్ గారు సమాజం 10 కుటుంబాల వారు తెలంగాణ సిక్కు రాష్ట్ర సిగలిగారు సంఘం తరపున ఏమైనా సేవ చేస్తే బాగుంటుందని ప్రాధేయపడ్డారు, తినడానికి తిండి లేని పరిస్థితులు జీవనం నడుస్తుంది కొన్ని రోజుల భారీ వర్షాలకు నుంచి, తెలంగాణ రాష్ట్రంలో సికలిగర్ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బౌరి దరియావ్ సింగ్, ఉపాధ్యక్షులు బౌరి హారజిత్ సింగ్, వీరు దృష్టికి తీసుకువచ్చారు మా పరిస్థితి కనీసం తిండి కూడా తినే స్థితిలో లేరు ఎలాగైనా మాకు కనీసం సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని వేడుకున్నారు, వీరు పై దృష్టికి తీసుకువెళ్లారు, ఈ విషయంపై స్పందించిన తెలంగాణ రాష్ట్ర సికిలిగార్ సమాజ్ సంగం అధ్యక్షులు కలాని ఆనంద్ సింగ్, ఉపాధ్యక్షులు బౌరి జగన్ సింగ్ బుధవారం రోజున జహీరాబాద్ లో సికలిగర్ సంఘం తరఫున వీరికి రైస్ బ్యాగ్, కందిపప్పు, చక్కెర, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. కమిటీ సభ్యులులకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కాలని గురముఖ్ సింగ్ (గుల్లు సింగ్ ), సంగారెడ్డి జిల్లా దరియావ్ సింగ్, ఉపాధ్యక్షులు హారజిత్ సింగ్, రాజు సింగ్, మోను సింగ్, వీరికి ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు

# సింగూర్ బిడ్జి వద్ద గొడవ

## భజరంగ్ దళ్ నేతలు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన






సందేశం టైమ్స్: పుల్కల్ మండలం ప్రతినిధి24సెప్టెంబర్‌సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని సింగూర్ ప్రాజెక్ట్ వద్ద మంగళవారం ఉదయం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి సుమారు 35 మంది పర్యాటకులు ఏడు కార్లలో వచ్చి బిడ్జి వద్ద సందర్శనలో పాల్గొంటుండగా, ఆ సమయంలో వారు రోడ్డుపై ఆపిచి నృత్యాలు, వినోద కార్యక్రమాలు నిర్వహించారు. దీని వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.అదే సమయంలో MRF కంపెనీకి చెందిన బస్సులు ఆ మార్గంలో ప్రయాణిస్తుండగా, డ్రైవర్ సాయిరాం వారికి దారి ఇవ్వాలని కోరగా, చర్చ తడబడింది. బస్సు డ్రైవర్‌పై కొందరు యువకులు దాడికి పాల్పడ్డారని సమాచారం. ఆ సమయంలో మద్దతుగా వచ్చిన సింగూర్ వాసులపై కూడా దాడి జరగగా, పలువురు గాయపడ్డారు. కొందరికి తలకు బలమైన గాయాలు జరిగినట్టు తెలుస్తోంది.సమాచారం అందుకున్న పుల్కల్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ ఘటనపై విచారణ జరిపిన పోలీసులు, దాడికి గురైన సింగూర్ గ్రామస్తులపైనే కేసులు నమోదు చేసి, దాడికి పాల్పడిన మైనార్టీ యువకులపై చర్యలు తీసుకోకపోవడం వివాదాస్పదంగా మారింది.ఈ విషయంలో ఆగ్రహానికి గురైన భజరంగ్ దళ్ కార్యకర్తలు బుధవారం పుల్కల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భజరంగ్ దళ్ రాష్ట్ర కో-కన్వీనర్ శ్రీ సుభాష్ చందర్ మాట్లాడుతూ, “ముస్లిం మైనార్టీలు పథకం ప్రకారం హిందువులపై దాడి చేశారు. అయినప్పటికీ బాధితులపైనే కేసులు నమోదవడం తీవ్రంగా ఖండించదగిన విషయం,” అని పేర్కొన్నారు.అంతేకాక, “తమ కార్యకర్తలపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించ,?? భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు, కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం,” అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ నాయకులు మనోహర్ గౌడ్, మంగలి ధన్ రాజ్, మంగలి మహేష్, బెస్త భరత్, దాసరి సాయిరాం, మలిగిరి మల్లేశం తదితరులుపాల్గొన్నారు.

# ఇటికేపల్లి బ్రిడ్జి పూర్తయ్యేదెన్నడు?





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 24సెప్టెంబర్‌సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నాగ్వార్ -ఇటికేపల్లి మధ్య బ్రిడ్జి నిర్మాణం పూర్తికాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో ఈ వాగు పొంగుతుండటంతో ఇటికేపల్లి, ఖాన్ జమాల్ పూర్, మాటూర్ ప్రజల రాకపోకలు నిలిచిపోయే పరిస్థితి ఉంది. ఏండ్లకు ఏండ్లు గడుస్తున్నా ఈ బ్రిడ్జి ఇటికేపల్లిలోకి వస్తున్న వారికి ఉత్సవ విగ్రహాంల కనిపిస్తోందే తప్ప పనులు ముందుకుపడటం లేదు. ఇటీవలే కుస్నూర్ వాగులో పడి ఇప్పటికే ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఓ వైపు కుస్నూర్ వాగు మరో వైపు ఇటికేపల్లి వాగు పొంగితే ఇటికేపల్లి, ఖాన్ జమాల్ పూర్, నాగ్వార్, కుస్నూర్ గ్రామ ప్రజలు మండల కేంద్రానికి వచ్చే దారులన్నీ మూసుకుపోతున్నాయి. అయినా ఈ బ్రిడ్జిల విషయంలో ఎలాంటి కదలికలు లేవంటే మీ చావు మీరు చావండి అనేనా దానర్థం?. అసలు ఇటికేపల్లి బ్రిడ్జి నిర్మాణం ఎందుకు ఆగిందో కూడా ఎవరికి తెల్వని పరిస్థితి ఇకనైనా పనులు వేగవంతం చేసి త్వరగా బ్రిడ్జి అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు డిమాండ్‌చేస్తున్నారు.

# అమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి..

## 18వ ఏట దుర్గమాతను నెలకొల్పడం ఎంతో అదృష్టం :

## నీలం మధు ముదిరాజ్..






సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి (సెప్టెంబర్ 23)దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి చిట్కుల్ గ్రామంలోని తన ఇంటి ఆవరణలో గత 18సంవత్సరాల నుండి నెలకొల్పుతున్న దుర్గమాత సన్నిధిలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరన్నవరాత్రులను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం సంతోషకరమన్నారు. లోక శాంతి కోసం దేవి శరన్నవరాత్రులలో తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలుగా అమ్మను పూజించి ఆరాధిస్తారని తెలిపారు. అమ్మలగన్నయమ్మ దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో పరిఢవిల్లాలని ఆయనఆకాంక్షించారు..

# తల్లి పాలు శిశువులకు శ్రేష్ఠమైనవి

## జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి



సూర్యాపేట, సెప్టెంబర్ 24 :పుట్టిన వెంటనే శిశువుకు తల్లి పాలను ఇవ్వడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని, తల్లి పాలలో ఉన్న పోషకాలు శారీరక, మానసిక వికాసానికి తోడ్పడతాయని జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ రోడ్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం-2025 లో భాగంగా నిర్వహించిన తల్లి పాల అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిశువులకు తల్లి పాలు అమృతసమానమని, అదనంగా చిరుధాన్యాల ద్వారా తయారు చేసిన పౌష్టికాహారం అందించడం ద్వారా మరింత ఆరోగ్యకరమైన భవిష్యత్తు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, పిల్లలకు అన్నప్రాశన మరియు అక్షరాభ్యాసం కార్యక్రమాలను కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓలు కిరణ్మయి, సుబ్బలక్ష్మి, మహిళా సాధికారత కోఆర్డినేటర్ చైతన్య, సూపర్వైజర్లు, అంగన్వాడీ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.



# హార్సిలీహిల్స్ అభివృద్ధిని పట్టించుకునేదెవరో...



**- ఉన్నతాధికారుల బదిలీతో పనులపై అనుమానాలు**
**- అతీగతీలేని ఒబెరాయ్ హోటల్.. పతంజలి వెల్‌నెస్ సెంటర్**
**- అడుగుముందుకు పడని క్రీడా శిక్షణా కేంద్రం పనులు**

బి.కొత్తకోట(అన్నమయ్య) సెప్టెంబర్ 24 (సందేశం టైమ్స్): ఆంధ్రా ఊటీగా గుర్తింపు ఉన్న ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్ అభివృద్ధి అటకెక్కినట్లే కనిపిస్తోంది. టూరిజం రంగాన్ని ఉరకలెత్తించి తద్వారా ఆదాయ మార్గాలను పెంచుకోవాలన్న సీఎం చంద్రబాబుఆదేశాల మేరకు జిల్లా ఉన్నతాధికారులు తమ వంతు ప్రయత్నాలను తీవ్రంగా చేశారు. అయితే వారి బదిలీలతో ఇక బ్రేక్ పడినట్టే అనిపిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పర్యాటకశాఖ హార్సిలీహిల్స్ అభివృద్ధిపై ఏమాత్రం దృష్టి పెట్టకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు తయారైంది పరిస్థితి.%కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత హార్సిలీహిల్స్ అభివృద్ధి కోసం ప్రయత్నాలు మొదలయ్యాయి. అయితే ఆ ప్రయత్నాలు ఫలించకపోవడం, తగిన నిధులు మంజూరు కాకపోవడం, ఆ అధికారులు బదిలీపై వెళ్లడంతో కథ మళ్లీ మొదటికొచ్చినట్లైంది. క్రీడల శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి జిల్లాకు చెందిన వ్యక్తి అయినా హార్సిలీహిల్స్‌లోని క్రీడా శిక్షణా కేంద్రం పనులు అడుగుముందుకు పడకపోవడం కూడా విస్మయం కలిగిస్తోంది.హిల్స్‌పై రూ.200 కోట్లతో ఒబెరాయ్ హోటల్ నిర్మిస్తామని చెప్పిన సంస్థకు ప్రభుత్వం 19.80 ఎకరాల భూమి కేటాయించి ఏళ్లు గడుస్తున్నా అది పెండింగ్‌లో ఉండటంతో రెండుసార్లు ఆ సంస్థ ప్రతినిధులను రప్పించి హిల్స్‌లో హోటల్ స్థాపనకు అనుకూలతలను జిల్లా అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో వివరించి వారిని ఒప్పించే ప్రయత్నం చేశారు. అయినా వారి నుంచి సానుకూల సమాచారం లేదు. పతంజలి సంస్థ ద్వారా వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు స్థలం, ఓ భవనం కేటాయించారు. ఆ సంస్థ అధినేత బాబా రాందేవ్ స్వయంగా వచ్చి హిల్స్ వాతావరణం, అనుకూలతలను పరిశీలించారు. ఈ రెండు నిర్మాణాలు జరిగితే హార్సిలీహిల్స్ జాతీయస్థాయి గుర్తింపుతో పాటు, ఉన్నతస్థాయి పర్యాటకుల సందర్శన, ఆదాయం పెరుగుతుందని భావించారు. అయితే వాటిపై అతీగతీ లేదు. ఈ విషయమై పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు.

%అడుగు ముందుకు పడని క్రీడా శిక్షణా కేంద్రం..

జాతీయ స్థాయి గుర్తింపు తేవడంలో భాగంగా క్రీడాకారులను తయారు చేయాలన్న లక్ష్యంతో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో శాప్‌కు 3.74 ఎకరాల స్థలాన్ని కేటాయించి, రూ.3.20 కోట్ల నిధులనూ విడుదల చేశారు. వాటిలో రూ.2.20 కోట్లు ఖర్చు చేసి ప్రహరీని నిర్మించారు. మిగిలిన నిధులు మురిగిపోయాయి. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ క్రీడా శిక్షణా కేంద్రం పనులు చేయడం అటుంచి, ఇందులో 2 ఎకరాలను సినీ దర్శక నిర్మాత మహీ రాఘవకు కట్టబెట్టేందుకు విఫలయత్నం చేశారు. సాధ్యం కాకపోవడంతో రూ.కోట్ల విలువైన స్థలం మిగిలింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. జిల్లాకే చెందిన మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి క్రీడల శాఖా మంత్రిగా ఉన్నారు. నిధులు మంజూరు చేయించి క్రీడా శిక్షణను ప్రారంభిస్తే, ప్రతిభావంతులైన క్రీడాకారులు తయారు కావడంతో పాటు హార్సిలీహిల్స్‌కు మరింత గుర్తింపు వస్తుంది.

సుందరీకరణ పనులైనా సాగేనా?

ఆశించిన విధంగా ప్రధాన ప్రాజెక్టుల స్థాపనకు బీజం పడకపోవడంతో అందుబాటులో ఉన్న నిధులతో పర్యాటకుల ఆకర్షణకు ఇటీవలి వరకు పనిచేసిన కలెక్టర్, ఆయన ఆదేశాల మేరకు టౌన్‌షిప కమిటీ చైర్మన్ హోదాలో మేఘస్వరూప్ పలు సుందరీకరణ పనులను చేపట్టారు. హిల్స్ ముఖద్వారం, హరితసర్కిల్, జిడ్డు క్రిష్ణమూర్తి సర్కిల్, వివేకానంద స్టాచ్యు, గాలిబండలపై సుందర నిర్మాణాలు చేపట్టారు. అన్ని సర్కిళ్లను కలుపుతూ వాకింగ్‌ట్రాక్‌కు అంచనాలు వేశారు.అయితే పనులు మొదలు కాలేదు. ఇకపై కొనసాగుతాయా అనే అనుమానం కూడా మొదలైంది. ఘాట్‌రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరైనా పనులు మొదలుకాలేదు. పర్యాటకుల రక్షణ కోసం కొండపై ఏర్పాటు చేసిన ఔట్‌పోస్ట్, దిగువ భాగంలో వాహనాల తనిఖీల కోసం ఏర్పాటైన పోలీస్ చెక్‌పోస్ట్ సిబ్బంది లేక ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ప్రస్తుత జిల్లా అధికారులు హిల్స్‌ను సందర్శించి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని, నిధులు మంజూరు చేయించి హార్సిలీహిల్స్ రూపురేఖలు మార్చాలని పర్యాటకులు కోరుతున్నారు.ప్రముఖ సంస్థ ఒబెరాయ్‌తో హోటల్ నిర్మాణం కోసం ఆ సంస్థ ప్రతినిధులను ఒప్పించే క్రమం, పతంజలి సంస్థ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు ప్రయత్నాలు, పీకేఎం ఉడా-టౌన్‌షిప కమిటీ నిధులతో పర్యాటకులను ఆకట్టుకునే సుందరీకరణ పనుల నిర్మాణం, ఘాట్ రోడ్డు నిర్మాణానికి మార్గం సుగమం చేయడంలో ఇటీవలి వరకు ఇక్కడ పనిచేసిన కలెక్టర్ చామకూరి శ్రీధర్, మదనపల్లి సబ్‌కలెక్టర్ మేఘస్వరూపల కృషి ఎనలేనిది. పలుమార్లు హిల్స్‌లో పర్యటించి అభివృద్ధికి ప్రయత్నం చేశారు. పలమనేరు-మదనపల్లి-కుప్పం అర్బన్ డెవల్‌పమెంట్ అథారిటీ, టౌన్‌షిప కమిటీ నిధులతో ప్రధాన కూడళ్లలో సుందర నిర్మాణాలు, కొండను చుట్టేస్తూ వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కొన్ని పనులు పూర్తవగా వాకింగ్‌ట్రాక్‌తో పాటు మరికొన్ని జరగాల్సి ఉంది. ఘాట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనా పనులు పెండింగ్‌లో ఉండిపోయాయి.

---

## ఉలిక్కిపడ్డ ఒంగోలు..
## అర్ధరాత్రి భూ ప్రకంపనలు..

ప్రకాశం: సెప్టెంబర్ 24 (సందేశం టైమ్స్): ఒంగోలులో స్వల్ప భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. అర్ధరాత్రి 2:53కు రెండు సెకండ్ల పాటు నగరంలో భూమి కంపించింది. భాగ్యనగర్, శర్మా కాలేజీ, దేవుడు చెరువు ప్రాంతాల్లో భూమి కంపించడంతో స్థానికులు ఒక్కసారిగా ఉల్లిక్కిపడ్డారు. దీనిపై సమాచారం అందుకున్న అధికారులు.. స్థానికుల నుంచి పూర్తిస్థాయిలో సమాచారం సేకరిస్తున్నారు. గతంలోనూ ప్రకాశం జిల్లాలో భూ ప్రకంపనలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే.




## 9.8 కిలోల గంజాయితో మహిళ అరెస్టు



పలాస, సెప్టెంబర్ 24 (సందేశం టైమ్స్): ఒడిశా రాష్ట్రం రాయఘడ జిల్లా మర్లభ గ్రా మానికి చెందిన కి రణ్ ఆనంద అనే మహిళను అరెస్టు చేసి ఆమె నుంచి 9.8 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు కాశీబుగ్గ సీఐ పి.సూర్యనారాయణ తెలిపారు.స్థానిక పోలీసుస్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎస్ఐ నర్సింహమూర్తి, పో లీసుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి పలాస రైల్వే స్టేషన్‌లో సాధారణ తనిఖీ లు నిర్వహిస్తుండగా కిరణ్‌ఆనంద అనే మహిళ గంజాయి బ్యాగ్‌ను పట్టుకొని రై ల్వే స్టేషన్‌కు వెళ్తుండగా తనిఖీ చేసి పట్టుకున్నామన్నారు. ఆమె గజపతి జిల్లా బద్యానాయక్ నుంచి గంజాయి కొనుగోలు చేసుకొని తమిళనాడులో ఉంటున్న బాలాజీ అనే బ్రోకర్‌కు గంజాయి ఇచ్చేందుకు వెళ్తుండగా.. పోలీసులకు పట్టుబడి నట్టు సీఐ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## శ్రీశైలంలో 10గేట్లతో నీటి విడుదల



శ్రీశైలం: సెప్టెంబర్ 24 (సందేశం టైమ్స్): శ్రీశైలం రిజర్వాయర్‌కు ఎగువ జూరాల స్పిల్‌వే, సుంకేసుల, హంద్రీ నుంచి డ్యాంకు 3.58లక్షల క్యూసెక్కులు ఇన్‌ఫ్లోగా వచ్చి చేరాయి. శ్రీశైలం పది గేట్ల ద్వారా సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. వరద వేగం పుంజుకోవడంతో గేట్ల ఎత్తును 14 అడుగులకు ఇంజనీర్లు పెంచారు. రెండు విద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి అనంతరం 65,482 క్యూసెక్కులు విడుదల చేశారు. గడిచిన ఇరవై నాలుగు గంటల్లో 31.869 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి గ్రిడ్‌కు జెన్‌కో అధికారులు అనుసంధానం చేశారు. సాయంత్రం నీటినిల్వ సామర్థ్యం 203 టీఎంసీలుగా ఉంది.

## నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి
## రూ.15 కోట్లు మంజూరు.. ఆవుల రాజిరెడ్డి

సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి (సెప్టెంబర్ 24)నర్సాపూర్ పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్లు మంజూరు చేసినట్లు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గారు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"నర్సాపూర్ పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది. ఈ నిధులు రహదారులు, కాలువలు, నీటి సౌకర్యాలు, వీధి లైట్లు మరియు మౌలిక వసతుల మెరుగుదలకు వినియో గించబడతాయి" అని తెలిపారు.అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి, జిల్లా మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారికి, జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు శ్రీ వివేక్ వెంకటస్వామి గారికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఇంకా ఆయన పేర్కొంటూ "తర్వలోనే TUFIDC ద్వారా మరో రూ.30 కోట్లు నర్సాపూర్ పట్టణ అభివృద్ధి కోసం రానున్నాయి. ఈ నిధులు చేరిన తర్వాత నర్సాపూర్ పట్టణానికి ఒక కొత్త రూపురేఖలు వస్తాయి"అనిఅన్నారు.



## అక్టోబర్ నెలలో రాష్ట్రస్థాయి క్రీడలుఎమ్మెల్యేను కలిసిన టీజీపీఈటీ నాయకులు

సందేశం టైమ్స్, సంగారెడ్డి టౌన్ ప్రతి నిధి:24సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు పట్టణంలో అక్టోబర్ నెలలో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి కబడ్డీ మరియు వాలీబాల్ టోర్నమెంట్ సందర్భంగా, ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లపై చర్చించేందుకు టీజీపీఈటీ (తెలంగాణ గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఎమ్లాయిస్ & టీచర్స్ అసోసియేషన్) సంగారెడ్డి జిల్లా నాయకులు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ టోర్నమెంట్ పటాన్‌చెరు మైత్రి గ్రౌండ్ లో నిర్వహించనుండగా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాలిటెక్నిక్ కళాశాలల నుండి విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొననున్నారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, జిల్లా నాయకుల ఆహ్వానాన్ని స్వీకరించడమే కాక, ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి అవసరమైన సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా టీజీపీఈటీ నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలుతెలిపారు.



# సముద్ర పోటుతో కొబ్బరిచెట్ల వినాశనం

**శంకరగుప్తంలో కొబ్బరిచెట్లను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తల బృందం..**
**శంకరగుప్తం కొబ్బరితోటల్లో అంబాజీపేట శాస్త్రవేత్తల బృందం పర్యటన**



అంబాజీపేట, సెప్టెంబర్ 24 (సందేశం టైమ్స్): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా దివి ప్రాంతంలో ఉన్న కేశనపల్లి, తూర్పుపాలెం తదితర ప్రాంతాల్లో సముద్రపునీరు పోటు వల్ల కొబ్బరిచెట్లు అధికంగా చనిపోతున్నాయని అం బాజీపేట డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, పరిశోధన కేంద్ర అధిపతి డాక్టర్ ఎం. ముత్యాలనాయుడు చెప్పారు. ఉ ద్యానపరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు, ఉద్యాన అధికారుల బృం దం ఆ ప్రాంతాలను పరిశీలించింది. ఈ సందర్భంగా పరిశోధన కేంద్రం అధి పతి డాక్టర్ ముత్యాలనాయుడు మాట్లాడుతూ జిల్లాలోని శంకరగుప్తం కాలువ వెంబడి ఉన్న పెద్ద ప్రాంతమన్నారు. ఆ ప్రాంతంలో కొబ్బరిచెట్లు 40 సంవత్సరాలపైబడి ఉన్నాయన్నారు. 2017 నుంచి ఆ ప్రాంతంలో కాలువ ద్వారా సముద్రపు ఉప్పునీరు వెనక్కి రావడంతో కొబ్బరి చెట్లు ఎక్కువగా మరణిస్తున్నాయన్నారు. ఈ కాలువద్వారా నీరు మళ్లేందుకు 9 కిలోమీటర్ల మేర మాత్రమే తవ్వకాన్ని చేపట్టారన్నారు. ప్ర భావిత ప్రాంతం తీరానికి శంకరగుప్తం దగ్గర గా ఉండడంతో ఆటుపోట్లు సమయంలో సముద్రపు నీరు అక్కడ ఉన్న కాలువలోకి ప్రవేశించి అనంతరం పక్కనే ఉన్న కొబ్బరి తోట్లలోకి పొం గి ప్రవహిస్తోందన్నారు. 2017 నుంచి నేల, భూగర్భ జలాల లవణీయత పెరిగిందని, ఇది పంట ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తోందన్నారు. ఈ విషయంలో నేల, ప్రభావిత పొలాల మట్టినమూనాలను సేకరించడం జరిగిందన్నారు. పీహెచ్, విద్యుత్ వాహకత, ఇతర కీలకమైన భౌతిక రసాయన పరిమితులను అధ్యయనం చేశారన్నారు. శంకరగుప్తం డ్రైనేజీ కాలువ తవ్వకాల ఆపరేషన్‌ను వీలైనంత త్వ రగా పూర్తిచేయాలని, ఈ సమస్యను అధిగమించేందుకు చేలల్లో జీలుగ, పచ్చిరొట్ట ఎరువు పంటనువేసి కలియదున్నడం, జిప్సం వేయడం వంటివి సిఫార్సు చేయాలని ఉద్యాన శాఖాధికారులకు సూచించారు. శాస్రవేత్తలు డి.వెంకటస్వామి, పెదబాబు, గోవర్ధనరావు, ఉద్యాన వన అధికారి శైలజ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నల్లమలలో 87 పెద్దపులులు



మార్కాపురం, సెప్టెంబర్ 24 (సందేశం టైమ్స్): నల్లమల అడవిలో ప్రస్తుతం 87 పెద్దపులులు ఉ న్నాయని ప్రాజెక్టు టైగర్-మార్కాపురం డిప్యూటీ డైరెక్టర్ అబ్దుల్ రవూఫ్ చెప్పారు. ప్రకాశం జిల్లా మార్కాపురం అటవీ శాఖ కార్యాలయంలో ల విలేకరుల సమావేశంలో ఆయన ఆ వివరాలు వెల్లడించారు. ఇక్కడ ఉన్న పులులను నాలుగేళ్లకోసారి లెక్కిస్తున్నామని తెలిపారు. 2022లో జాతీయ పులుల గణన సమయంలో 74 ఉన్నాయని, వాటి సంఖ్య ప్రస్తుతం 87కు చేరిందని చెప్పారు. మళ్లీ 2026లో ట్రాప్ కెమెరాల ద్వారా పులుల గణన చేపట్టనున్నట్టు తెలిపారు. త్వరలో ఎన్ఎస్‌టీఆర్(నాగార్జున సాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వ్) పరిధి విస్తరించనుందన్నారు. నల్లమలలో ఉన్న పులులు ఇప్పటికే కడప, అన్నమయ్య, రాయచోటి జిల్లాలు దాటి శేషాచలం అడవుల వరకు సంచరిస్తున్నాయని చెప్పారు. పులులను ట్రాప్ చేసేందుకు అడవిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, నల్లమలలో ఎకో టూరిజానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని, వన్యప్రాణుల సంరక్షణకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తుమ్మలబైలు, బైర్లూటి, పచ్చర్ల, రోళ్లపాడు ప్రాంతాల్లో రాత్రిపూట సందర్శనకు క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వన్యప్రాణుల జోలికి వెళితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పిచ్చిరెడ్డి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నాగరాజుగౌడ్ పాల్గొన్నారు.


# 33 కోట్లు కొట్టాలి.. గోవాలో సెటిలవ్వాలి





రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 24 (సందేశం టైమ్స్):ఆడి, బెంజ్, బీఎండబ్ల్యూ వంటి లగ్జరీ కార్లను నెలకొకటి మారుస్తాడు..! నెలకు రూ. 2లక్షలు అద్దె చెల్లిస్తూ విలాసవంతమైన విల్లాలో ఉ ంటాడు.. కోటీశ్వరుడిలా బిల్డప్ ఇస్తాడు.. కానీ, అతనో దొంగ..! మామూలు దొంగ కాదు.. రూ.3వేలతో మొదలుపెట్టి రూ.3 కోట్ల వరకూ దోచిన ఘరానా దొంగ..! పేరు బత్తుల ప్రభాకరరావు అలియాస్ బోతా ప్రభాకర్, అలియాస్ రాహుల్ రెడ్డి ఇలా.. రకరకాల పేర్లతో తిరుగుతుంటాడు. చిత్తూరు జిల్లా సోమల మండలం ఇరికిపెంటకు చెందిన 35 ఏళ్ల ప్రభాకరరావు ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ గేటెడ్ కమ్యూనిటీ విల్లాలో ఉంటున్నాడు. కేవలం పది చోరీల్లోనే రూ.3 కోట్లు కొల్లగొట్టిన ప్రభాకర్.. దోచుకున్న సొమ్మును విలాసాలకు ఖర్చు చేస్తాడు. పలు రాష్ట్రాల్లో అతనిపై సుమారు 90కిపైగా కేసులున్నాయి. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ప్రభాకర్‌తోపాటు ముగ్గురు నిందితులను ఒక కేసు నిమిత్తం విజయవాడలోని 4వ ఏజేఎఫ్‌సీఎం కోర్టులో హాజరుపరిచేందుకు ఐదుగురు పోలీసులు జీపులో తీసుకెళ్లారు. కోర్టు రిమాండు పొడిగించడంతో వారంతా తిరుగు ప్రయాణమయ్యారు. రాత్రి 7.30 గంటల సమయంలో తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని దుద్దుకూరు శివారులో టిఫిన్ చేసేందుకు ఆగిన సమయంలో... టీ గ్లాసు పడేస్తున్నట్టు నటించిన ప్రభాకర్ ఒక్క ఉదుటున పొలాల్లోకి దూకి పారిపోయాడు.రోజూ జిమ్ చేసే ప్రభాకర్ రన్నింగ్ బాగా చేస్తాడు. రన్నింగ్‌లో ఉన్న లారీ వెంట పరుగెత్తి అలవోకగా ఎక్కేస్తాడు. దీంతో అతడు దుద్దుకూరు చిట్యాల జాతీయ రహదారిలో ఏదైనా వాహనం ఎక్కి పరారై ఉంటాడని అనుమానిస్తున్నారు. పట్టుకోవడానికి 15 మంది చొప్పున మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సీసీ పుటేజీలను జల్లెడ పడుతున్నారు. ఈ గజదొంగ ఆచూకీ తెలియజేసినా, పట్టుకున్నా రూ.50 వేలు నగదు బహుమతి అందజేస్తామని కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ ప్రకటించారు. 2022లో కూడా విశాఖపట్నం సెంట్రల్ జైలు నుంచి పరారయ్యాడు. నిందితుడి చరిత్ర తెలిసినా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చోరీల ద్వారా రూ.33 కోట్లు సంపాదించి ఆ తర్వాత గోవాలో సెటిలవ్వాలని అనుకున్నాడు. నేరం చేయదలచుకున్న చోటును 1 నుంచి 3 నెలల పాటు పరిశీలిస్తాడు. పక్కా లెక్కలతో దొంగతనం చేస్తాడు.

# సీనియర్ మృదంగ విద్వాంసులు సత్యం ఇకలేరు



-విజయనగరం కోట :"సెప్టెంబర్ 24 (సందేశం టైమ్స్): విజయనగర పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ మృదంగ విద్వాంసులు వెంపడాపు సత్యం(76) రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన కోలంక వెంకటరాజు, కాత్రావులపల్లి వీరభద్ర రావు శిష్యులు. ప్రత్యేకించి హరికథకి వారి మృదంగ సహకారం మరువలేనిది. అనేక వేల హరికథలకు వారి మృదంగ సహకారం అందించారు. వారి మృతికి నగరంలో మృదంగ విద్వాంసులు, వి .అప్పలస్వామి, డాక్టర్ మండపాక రవి, రాధాకృష్ణ, శివకుమార్, మహేశ్వర రావు తదితరులతోపాటు, వివిధ విద్వాంసులు కాళ్ళ నిర్మల భాగవతారిణి, రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ అధ్యాపకులు, విద్యార్థులు,సభ్యులు, ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ సభ్యులు, వయొలిన్ విద్వాంసులు త్రినాథరావు, సుబ్బరాజు తదితరులు సంతాపం తెలియజేస్తూ వారి సంగీత సేవలు మరువలేనివని తెలియజేశారు.

# ఉదయం 6గంటలకే యూరియా కోసం ఎదురుచూపులు



బి.కొత్తకోట సెప్టెంబర్ 24 (సందేశం టైమ్స్): రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత ఉంది. అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలానికి సరిపడా యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం యూరియా కొరత లేదని చెబుతున్నప్పటికీ యూరియా కొరతతో మొక్కజొన్న, వరి నాటిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు స్వయంగా రైతులు చెబుతున్నారు. చాలీచాలని యూరియా వస్తుండడంతో కనీసం రైతులకు తెలిసే లోపల అయిపోతుండడం, ఎటువంటి సమాచారం మండల అధికారులు రైతులకు తెలపకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కందులు వచ్చిన విషయం కూడా తెలియదని పలువురు రైతులు తెలిపారు. యూరియా విషయంలో ప్రభుత్వం విఫలమైందని, ఉ న్నతాధికారుల సైతం కొరత లేదని తెలపడం ఆశ్చర్యంగా ఉందని పలువురు రైతులు తెలిపారు.

# జలాశయాలకు భారీగా నీరు



విజయపురిసౌత్, తాడేపల్లి సెప్టెంబర్ 24 (సందేశం టైమ్స్): కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా ఎగువనున్న జలాశయాలు నిండి దిగువకు నీరు విడుదల చేస్తున్న నేపథ్యంలో సాయంత్రానికి శ్రీశైలం జలాశయం నుండి 3,42,506 క్యూసెక్కులు నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు వచ్చి చేరుతోంది. దీంతో సాగర్ ప్రాజెక్టు 26 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. 12 గేట్లను 5 అడుగుల వరకు, 14 గేట్లను 10 అడుగుల వరకు ఎత్తి 2,93,262 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. సాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 586.50 అడుగులవద్ద ఉంది. నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 302.9125 టీఎంసీలుంది. జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,495 క్యూసెక్కులను, కుడికాల్వ ద్వారా 9500, ఎడమ కాల్వ ద్వారా 3549, ఎస్ఎల్‌బిసి ద్వారా 2400, లో లెవల్ కెనాల్ ద్వారా 300, మొత్తంగా 3,42,506 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ఇదిలా ఉండగా తాడేపల్లిలోని ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణానది వరద ఉధృతి దృష్ట్యా మంగళవారం మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. సాయంత్రానికి 4 లక్షల11 వేల క్యూసెక్కుల నీరు బ్యారేజీ వద్దకు చేరుతుండగా అంతే స్థాయిలో నీటిని బ్యారేజీకున్న 70 గేట్లు ఎత్తి దిగువకు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలని అధికారులు సూచించారు.

# వర్షానికి కూలిన పెంకుటిల్లు



సామర్లకోట సెప్టెంబర్ 24 (సందేశం టైమ్స్):గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు సామర్లకోటలో పెంకుటిల్లు కుప్పకూలింది. ఆ ఇంటిలో నివసిస్తున్న కుటుంబానికి తృటిలో ప్రమాదం తప్పింది. బాధితులు, స్థానిక కౌన్సిలర్ నేతల హరిబాబు తెలిపిన వివరాలు ప్రకారం పట్టణ పరిధిలోని 13వ వార్డులో ఎడ్ల కోటయ్య, ఎడ్ల నూకమణి, ఎడ్ల శ్రీను పెంకుటింటిలో నివాసం ఉంటున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు గోడలు పూర్తిగా తడిచి పోయాయి. దీంతో రాత్రి కుటుంబామంతా నిద్రకు సిద్ధమవుతుండగా ఇంటిపై కప్పుతో పాటు సగానికి పైగా ఇల్లు కూలిపోయింది. ఆ సమయంలో దంపతులు ఇంట్లోనే ఉండగా ఇంటి పైభాగం కూలుతున్నట్లు శబ్ధం వినిపించడంతో కుటుంబీకులు వెంటనే బయటకు పరుగులు తీసి ప్రాణాలను కాపాడుకున్నారు. అయితే తమకు ఇల్లు కట్టుకునే స్థోమత లేకనే పాత ఇంట్లో ఉంటున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కుటుంబీకులు కోరారు.

# సచివాలయ ఉద్యోగుల నిరసన



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 24 (సందేశం టైమ్స్):: తాళ్లపూడిఎపి సచివాలయ ఉద్యోగుల జెఏసి పిలుపు మేరకు నుంచి సచివాలయ ఉ ద్యోగులు నల్ల రిబ్బన్లు ధరించి ఆందోళన చేపట్టారు. రాజమహేంద్రవరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో సంఘ కార్యదర్శుల సమావేశం జిల్లా చైర్మన్ వరసాల రామదాసు అధ్యక్షతన నిర్వహించారు. ఉద్యోగులను మాతృ శాఖలకు పంపించాలని, జూనియర్ అసిస్టెంట్ స్కేల్ అమలు చేయాలని, నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, ప్రభుత్వ సెలవు దినాలలో బలవంతపు పనులు అప్పగించరాదని, ఉ ద్యోగుల ఇంటింటి సర్వే పేరుతో వేధింపులు నిలిపివేయాలని, ఆత్మగౌరవం కాపాడాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని సుమారు 4600 మంది సచివాలయ ఉద్యోగులు నేటి ఆందోళనలో పాల్గొన్నట్టు తెలిపారు. కన్వీనర్ కె.సుధాకర్, కో చైర్మన్ షేక్ గౌసియా బేగం, కో-కన్వీనర్ కె.బాల రజని, ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.గిరి ప్రసాద్ ప్రసాద్ వర్మ పాల్గొన్నారు. తాళ్లపూడి వాలంటీర్లు నిర్వహించే అనేక విధులను సచివాలయ ఉ ద్యోగులపై భారం మోపడాన్ని నిరసిస్తూ ఆ శాఖ ఉద్యోగులు లనల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ క్రమంలో ఆయా కార్యాలయాల ఎదుట కొద్దిసేపు నిరసన వ్యక్తం చేశారు. పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ దశలవారీ పోరాటంలో

# రాజేంద్రనగర్‌లో దారుణం.. అత్యంత కిరాతకంగా హత్య..




హైదరాబాద్: సెప్టెంబర్ 24 (సందేశం టైమ్స్): రాజేంద్రనగర్ పరిధిలో దారుణ ఘటన వెలుగు చూసింది. గుర్తు తెలియని వ్యక్తిని దుండగులు దారుణంగా హత్య చేశారు. వ్యవసాయ వర్సిటీ సమీపంలోని బెంగళూరు జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం అయ్యింది. అటుగా వెళ్తున్న స్థానికులు రక్తపు మడుగులో పడి ఉన్న శవాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. ఘటనకు సంబంధించి వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. రాజేంద్రనగర్ వ్యవసాయ యూనివర్సిటీ సమీపంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. ప్రాథమిక విచారణలో కత్తితో గొంతుకోసి అత్యంత కిరాతకంగా హత్య చేసినట్లు ఆనవాళ్లు గుర్తించామని పేర్కొన్నారు. క్లూస్ టీం సహాయంతో ఆధారాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. ఎక్కడో హత్య చేసి శవాన్ని ఇక్కడికి తీసుకొచ్చి పడేసినట్లుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. అసలు హత్యకు గురైన వ్యక్తి ఎవరు..? ఎందు కోసం హత్య చేశారు..? హత్య చేసి ఇక్కడి వరకు తీసుకురావల్సిన అవసరం ఏంటి..? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కేసును ఛేదించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నగరంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న వరుస హత్యలతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నాయి. కాగా, గత కొన్ని రోజుల క్రితం నగరంలో.. మహిళల మృతదేహాలు కలకలం రేపిన సంగతి తెలిసిందే.

# మేథా స్కూల్ డ్రగ్స్ కేసు..
# గురువారెడ్డిని అరెస్టు చేసిన ఈగల్ టీం..

సెప్టెంబర్ 24 (సందేశం టైమ్స్): మేథా స్కూల్ డ్రగ్స్ కేసులో మరో కీలక ముందడుగు పడింది. ఈ కేసును ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్న ఈగిల్ టీమ్ తాజాగా మరొకరిని అరెస్ట్ చేసింది . స్కూల్ డైరెక్టర్ జయప్రకాష్ గౌడ్‌కు ఆల్ప్రజోల తయారీ కోసం ఫార్ములా ఇచ్చిన గురువారెడ్డిని ఈగిల్ టీమ్ అదుపులోకి తీసుకుంది. గురువారెడ్డి పై గతంలో కూడా కేసులు ఉన్నట్లు గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు నార్కోటిక్స్ కేసులో అరెస్ట్ అయిన తర్వాత తాను ఇలాంటి పనులు చేయలేదని ఈగల్ టీమ్‌కు గురువారెడ్డి చెప్పినట్టు తెలుస్తోంది. మరోవైపు జయప్రకాష్ గౌడ్‌ను ఐదు రోజులపాటు తమ కస్టడీకి అప్పగించాల్సిందిగా ఈగల్ టీమ్ కోరింది. కాగా, డబ్బు సంపాదనే లక్ష్యంగా మత్తు మందును తయారు చేసి విక్రయిస్తున్న మేథా స్కూల్ కరస్పాండెంట్ జయప్రకాశ్ గౌడ్‌ను కొన్ని వారాల క్రితం ఈగల్ టీమ్ అరెస్ట్ చేసింది. విచారణలో జయప్రకాశ్ గౌడ్ కీలక విషయాలు వెల్లడించాడు %గురువారెడ్డి అనే వ్యక్తి దగ్గర్నుంచి ఫార్ములాని కొనుగోలు చేశానని, ఆరు సార్లు మత్తుమందు తయారు చేయడంలో ఫెయిల్ అయి, ఏడో సారి సక్సెస్




అయ్యానని జయప్రకాశ్ గౌడ్ వెల్లడించాడు. రోజుకు కిలో చొప్పున మత్తు మందు తయారు చేసి స్కూటీ పైన తీసుకువెళ్లి సప్లై చేశానని జయప్రకాశ్ అంగీకరించాడు. తాను తయారు చేసిన డ్రగ్‌ను మహబూబ్ నగర్‌తో పాటు హైదరాబాదులోని పలు కల్లు కాంపౌండ్లకి సప్లై చేశానని అంగీకరించాడు.


# విచారణ కోసం పిలిచి కొట్టారు



మిర్యాలగూడ , సెప్టెంబర్ 24 (సందేశం టైమ్స్): ఓ కేసు విచారణ కోసం పోలీస్ స్టేషన్‌కు పిలిపించిన ఎస్‌ఐ తనను తీవ్రంగా కొట్టారని ఓ గిరిజన యువకుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈనెల 9న జరిగిన ఈ ఘటనపై బాధితుడు దానావత్ సాయిసిద్ధు తన కుటుంబసభ్యులు, గిరిజన నాయకులతో కలిసి నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. “నా స్వగ్రామం నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం కొత్తపేట తండాలో ఈనెల 2న జరిగిన ఓ వివాదంపై వాడపల్లి పోలీసస్టేషన్‌లో ఇరువర్గాలు ఫిర్యాదు చేసుకున్నాయి. దీని విచారణ కోసం ఈనెల 9న ఉదయం పోలీసులు మా ఇంటికి వచ్చారు. ఎస్‌ఐ శ్రీకాంత్‌రెడ్డి స్టేషన్‌కు తీసుకురమ్మన్నారని చెప్పి నన్ను కులం పేరుతో దూషిస్తూ, చేతులతో కొడుతూ పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లారు. ఈనెల 3న మిర్యాలగూడలో యూరియా కోసం జరిగిన ధర్నాలో ఎందుకు పాల్గొన్నావని కాళ్లు కట్టేసి కొట్టారు. ఈ దెబ్బల వల్ల నడవలేని స్థితిలో ఉన్న నాకు ట్యాబ్లెట్లు ఇచ్చి అదేరోజు సాయంత్రం మిర్యాలగూడ కోర్టులో హాజరుపరిచారు. నాపై పోలీస్ స్టేషన్‌లో జరిగిన హింస గురించి న్యాయమూర్తికి చెప్పాను. ఆయన నాకు రిమాండ్ విధించి, వైద్యపరీక్షలు చేయించాలని ఆదేశించారు. ఈ విషయమై నా భార్య భూమిక ఈనెల 15న ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లో ఫిర్యాదుచేయగా, 22న బెయిల్ మంజూరు అయింది. విచారణ పేరుతో విచక్షణారహితంగా కొట్టి కులం పేరుతో దూషించిన ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలి” అని సాయి సిద్ధు కోరాడు. గిరిజన యువకుడిపై ఎస్‌ఐ చేసిన దాడి అమానుషమని, ఎస్‌ఐపై చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళన చేస్తామని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్‌నాయక్ హెచ్చరించారు. ఈ ఆరోపణలపై ఎస్‌ఐ శ్రీకాంత్‌రెడ్డిని ప్రశ్నించగా.. ‘ఓ కేసు విచారణ నిమిత్తం సాయిసిద్ధును మొదట స్టేషన్‌కు పిలిపించినా రాలేదు. దీంతో 9న సిబ్బందిని పంపి స్టేషన్‌కు తీసుకొచ్చాం. విచారణకు ఎందుకు రాలేదని ప్రశ్నించాం. యూరియా కోసం ధర్నా చేసేందుకు మిర్యాలగూడకు వెళ్లానని చెప్పాడు. నీకు భూమి లేనప్పుడు యూరియాతో ఏం పని అని ప్రశ్నించామే తప్ప.. సాయిసిద్ధును కొట్టలేదు’ అని ఎస్‌ఐ వివరణ ఇచ్చారు.

# గ్యాంగ్‌రేప్ చేసి కర్రతో కొట్టి హత్య

హైదరాబాద్ సిటీ సెప్టెంబర్ 24 (సందేశం టైమ్స్): కిస్మత్‌పూర్‌లో దారుణహత్యకు గురైన 32 ఏళ్ల మహిళ హత్య కేసును ఎట్టకేలకు పోలీసులు ఛేదించారు. ఆమెపై దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడి కొట్టి చంపారని విచారణలో తేల్చారు. రాజేంద్రనగర్ జోన్ డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈనెల 16న కిస్మత్‌పూర్ వంతెన వద్ద గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని కనుగొన్నారు. మృతదేహం ఉన్న స్థితిని బట్టి.. ఆమెపై అత్యాచారం చేసి హత్యచేసి ఉంటారని అనుమానించారు. హతురాలిని నాంపల్లిలోని ఆగాపురకు చెందిన గృహిణిగా గుర్తించారు. ఈనెల 14న ఆ మహిళ, ఓ కల్లుకాంపౌండ్‌కు వెళ్లి కల్లు తాగి ఆ మత్తులో పిల్లర్ నంబరు 143 వద్ద కూర్చుంది. లంగర్‌హౌజ్ ప్రశాంత్‌నగర్‌కు చెందిన మేకా దుర్గారెడ్డి అనే ఆటోవాలా, ఆమెను చూసి తన ఆటోలో బలవంతంగా కూర్చోబెట్టుకున్నాడు. బీరు, బిర్యాని కొనుగోలు చేసి.. ఆమెను ఆటోలో సాతురాయి సమీపంలోని కేవీఎల్‌సీసీ ఫంక్షన్ హాల్ సమీపంలోకి తీసుకెళ్లాడు. అక్కడ ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను ఆరాంఘర్ ఎక్స్ రోడ్డులోని ఫిల్లర్ నంబర్ 306 వద్ద దింపాడు. కొద్దిసేపటికి ఒంటరిగా ఉన్న బాధితురాలిని టోలిచౌకికి చెందిన ఇద్దరు ఆటో డ్రైవర్లు గులాం దస్తగిర్ ఖాన్(26), మహ్మద్ ఇమ్రాన్(25) చూశారు. ఇద్దరు కలిసి ఆమెను బలవంతంగా ఓ అద్దె ఆటోలో ఎక్కించుకున్నారు. అక్కడి నుంచి ఆమెను బుద్వేల్ మీదుగా కిస్మత్‌పూర్ వంతెన



వద్దకు తీసుకువెళ్లారు. అక్కడ చెట్ల పొదల్లో ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమె ప్రతిఘటించడంతో దస్తగిర్ ఖాన్ బాధితురాలిని కర్రలతో తీవ్రంగా కొట్టాడు. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. అనంతరం మృతదేహాన్ని అక్కడి చెట్ల పొదల్లో వదిలేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. రెండ్రోజుల తర్వాత మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సీసీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేసిన పోలీసులు, ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కాగా ముగ్గురూ పాత నేరస్తులేనని.. వివిధ పోలీస్ స్టేషన్లలో వారిపై ఇప్పటికే కేసులు ఉన్నాయని పోలీసులు వెల్లడించారు.

# చేగుంట మదర్సాలో ఫుడ్ పాయిజన్



చేగుంట/రామాయంపేట, సెప్టెంబర్ 24 (సందేశం టైమ్స్): మెదక్ జిల్లా చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలోని మదర్సాలో సుమారు పది మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురయ్యారు. రాత్రి భోజనం చేసిన తర్వాత వారికి కడుపునొప్పి, వాంతులు, విరోచనాలు అయ్యాయి. వెంటనే స్పందించిన మదర్సా నిర్వాహకులు విద్యార్థులను రామాయంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ ఉదయం ఆస్పత్రికి వెళ్లి విద్యార్థుల ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# 27 వరకు భారీ వర్షాలు

సెప్టెంబర్ 24 (సందేశం టైమ్స్):తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఈ నెల 25న అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. 26 నాటికి అది వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. వాయుగుండం 27 నాటికి తీరాన్ని దాటే అవకాశం ఉందని వెల్లడించింది. దీని ప్రభావంతో 27 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు అనేక జిల్లాల్లో కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. బుధ, గురువారాల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ రెండు రోజులకు యెల్లో అలెర్ట్ జారీ చేసింది. 26, 27తేదీలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆ రెండు రోజులు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఇక బుధవారం రాష్ట్రంలోని వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు అక్కడక్కడ కురుస్తాయని వెల్లడించింది. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. నాగార్జునసాగర్ 26 గేట్ల నుంచి నీటి విడుదల కొనసాగుతోంది. 312 టీఎంసీల సామర్థ్యానికిగాను సాగర్‌లో 302.9 టీఎంసీల




నీరు ఉంది. ప్రాజెక్టు నుంచి మొత్తం 3,42,506 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా అంతే మొత్తంలో ఇన్ ఫ్లో వస్తోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 3.98 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉన్నది. పది గేట్లను 14 అడుగుల మేర ఎత్తి 3,49,620 క్యూసెక్కులను, కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల ద్వారా 65,482 క్యూసెక్కులను విడుదలచేస్తున్నారు. ప్రాజెక్టు సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 203.89 టీఎంసీల నీరు ఉంది. జూరాలకు 3.32 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 45 గేట్లను ఎత్తి 3.14 లక్షల క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 25,676 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. యాదాద్రి జిల్లాలో ఉదయం వరకు మోస్తరు వర్షం కురిసింది. అత్యధికంగా రాజాపేట మండలంలో 10.5 సెం.మీ, సంస్థాన్‌నారాయణపురం మండలంలో 10.1 సెం.మీ. వర్షపాతం నమోదైంది.

# నెలాఖరులోగా 124 కోట్ల బకాయిలు చెల్లించాలి




పంజాగుట్ట, సెప్టెంబర్ 24 (సందేశం టైమ్స్): రేషన్ డీలర్లకు రావాల్సిన కమీషన్ బకాయిలు రూ.124 కోట్లను ఈనెలాఖరు లోపు చెల్లించాలని రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. లేకపోతే అక్టోబరు 1, 2 తేదీల్లో సోమాజిగూడలోని పౌరసరఫరాల శాఖ కార్యాలయం ఎదుట శాంతియుతంగా ఉపవాస నిరసన దీక్షను చేపడతామని సంఘం అధ్యక్షుడు నాయకోటి రాజు ప్రకటించారు. అయినా, ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోతే అక్టోబరు 3 నుంచి రేషన్ దుకాణాలు బంద్ చేస్తామని ఆయన హెచ్చరించారు. పండుగ సమయంలో తమ బకాయిలు విడుదల కాక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలలుగా తమ కమీషన్ డబ్బులు చెల్లించడం లేదని, సుమారు రూ. 124 కోట్లు, గన్ని సంచులకు సంబంధించి సుమారు రూ.15 కోట్ల మేరా ప్రభుత్వం నుంచి తమకు రావాల్సి ఉందని పేర్కొన్నారు. వీటిని ఈ నెలాఖరు లోపు చెల్లించాలని రాజు డిమాండ్ చేశారు.

# బ్లాక్‌లో ఓజీ టికెట్లు..
# రూ. 800 టికెట్ 2500లకు..

సెప్టెంబర్ 24 (సందేశం టైమ్స్):ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన ‘ఓజీ’ సినిమా రేపు ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ రోజు రాత్రి రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా ప్రీమియర్ షోలు పడనున్నాయి. ఇక, విడుదలకు ముందే ఓజీ రికార్డుల మీద రికార్డులు క్రియేట్ చేస్తోంది. సినిమా టికెట్లు ఆన్‌లైన్‌లో హాట్ కేకుల్లా అమ్ముడుపోతున్నాయి. అయితే, సినిమా క్రేజ్‌ను కొంతమంది క్యాష్ చేసుకుంటున్నారు. బ్లాక్ దందాకు పాల్పడుతున్నారు. ఓజీ సినిమా టికెట్లను బ్లాక్‌లో అమ్ముతున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందిరా నగర్‌లో ఓ వ్యక్తి ఓజీ సినిమా టికెట్లను బ్లాక్‌లో విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వారు వెంటనే అక్కడికి వెళ్లి నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. ఆ వ్యక్తి 800 రూపాయల టికెట్లను 2500 రూపాయలకు అమ్ముతున్నట్లు తేలింది. పోలీసులు అతడి వద్దనుంచి 25 సినిమా టికెట్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అతడ్ని స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు. కాగా, (బుధవారం) రాత్రి 10 గంటలకు ఆంధ్రప్రదేశ్‌లో ప్రీమియర్ షో పడనుంది.



# క్రీడావార్తలు



## నేడు ఆసియా కప్‌లో భారత్, బంగ్లా మ్యాచ్..

### ప్రిడిక్షన్ ఏంటి, ఓడితే ఎలా..



ఆసియా కప్ 2025 సూపర్ ఫోర్ దశలో భారత్, బంగ్లాదేశ్ మధ్య హై వోల్టేజ్ మ్యాచ్ ఈ రోజు (సెప్టెంబర్ 24, 2025న) దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్ రెండు జట్లకు కీలకం. ఎందుకంటే ఇది ఫైనల్‌కు చేరే అవకాశాలను డిసైడ్ చేస్తుంది. భారత జట్టు సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలో ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు అన్ని మ్యాచుల్లో గెలిచింది. బంగ్లాదేశ్ కూడా శ్రీలంకపై విజయంతో ఆత్మవిశ్వాసంతో ఉంది. దీంతో ఈ మ్యాచ్ రసవత్తరంగా మారనుంది.సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టు ఈ ఆసియా కప్‌లో మంచి ఫామ్‌లో ఉంది. ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్‌లలో మూడు గెలిచి, సూపర్ ఫోర్ పాయింట్స్ టేబుల్లో అగ్రస్థానంలో నిలిచింది. పాకిస్తాన్‌పై ఆరు వికెట్ల తేడాతో సాధించిన విజయంలో ఓపెనర్ అభిషేక్ శర్మ అద్భుతమైన బ్యాటింగ్‌తో అభిమానులను ఆకట్టుకున్నాడు.శుభ్‌మన్ గిల్, తిలక్ వర్మ, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా వంటి ఆటగాళ్లు బ్యాటింగ్‌లో బలంగా ఉన్నారు. బౌలింగ్‌లో జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి లాంటి బౌలర్లు ప్రత్యర్థులను కట్టడి చేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో కూడా భారత్ తమ ఆధిపత్యాన్ని కొనసాగించాలని భావిస్తోంది.బంగ్లాదేశ్ జట్టు లిట్టన్ దాస్ నాయకత్వంలో సూపర్ ఫోర్ దశలో శ్రీలంకపై గెలిచి ఊపు మీద ఉంది. టాంజిద్ హసన్, తౌహిద్ హృదయ్, షమీమ్ హుస్సేన్ లాంటి బ్యాట్స్‌మెన్ జట్టుకు మంచి సపోర్ట్ ఇస్తున్నారు. బౌలింగ్‌లో టాస్కిన్ అహ్మద్, షోరిఫుల్ ఇస్లాం, ముస్తాఫిజుర్ రహ్మాన్ లాంటి పేసర్లు భారత బ్యాట్స్‌మెన్‌లను ఇబ్బంది పెట్టే సత్తా కలిగి ఉన్నారు. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఆటగాళ్లు ఒత్తిడిని తట్టుకుని, భారత్‌ను ఓడిస్తే ఫైనల్‌కు చేరే అవకాశం ఉంది.భారత్, బంగ్లాదేశ్ ఆసియా కప్‌లో ఇప్పటివరకు 17 సార్లు తలపడ్డాయి. అందులో భారత్ 16 మ్యాచ్‌లలో విజయం సాధించగా, బంగ్లాదేశ్ కేవలం ఒక్కసారి మాత్రమే గెలిచింది. గూగుల్ ప్రిడిక్షన్ ప్రకారం చూస్తే ఈ మ్యాచులో భారత్ గెలిచేందుకు 91 శాతం అవకాశం ఉండగా, బంగ్లా జట్టుకు 9 శాతం ఛాన్స్ ఉంది.కవేళ భారత్ ఓడినా, ఫైనల్‌కు చేరే అవకాశం ఇంకా ఉంటుంది. ఎందుకంటే ఇప్పటికే మూడు వరుసగా గెలిచి అగ్రస్థానంలో ఉంది. కానీ బంగ్లాదేశ్‌కు ఈ విజయం ఫైనల్‌కు చేరేందుకు చాలా కీలకం. ఈ రోజు రాత్రి 8 గంటలకు సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్, సోనీలివ్ యప్‌టీవీలలో ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌ను చూడవచ్చు.

## శ్రీలంకను ఓడించిన పాకిస్తాన్..

### ఫైనల్ చేరే ఛాన్సుందా, నెక్స్ట్ ఏంటి



ఆసియా కప్)లో నిన్న రాత్రి అబుధాబిలో జరిగిన డూ ఆర్ డై కీలక మ్యాచ్‌లో పాకిస్తాన్ శ్రీలంకను 5 వికెట్ల తేడాతో ఓడించింది. దీంతో ఫైనల్ చేరే అవకాశాలను మెరుగుపరచుకుంది. 134 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పాకిస్తాన్ 80–5 వద్ద కష్టాల్లో పడినప్పటికీ, హుస్సేన్ తలత్, మహ్మద్ నవాజ్ జోడీ అద్భుతంగా ఆడి జట్టును విజయం దిశగా తీసుకెళ్లారు.మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక, పవర్‌ప్లేలో 53 పరుగులు సాధించినప్పటికీ, మూడు కీలక వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ కుసల్ మెండిస్‌ను రెండో బంతికే ఔట్ చేసిన పాకిస్తాన్ యువ పేసర్ షాహీన్ ఆఫ్రిదీ, శ్రీలంక ఇన్నింగ్స్‌కు గట్టి షాక్ ఇచ్చాడు. ఎనిమిదో ఓవర్‌లో చరిత్ అసలంక, దసున్ షనక వరుసగా ఔట్ కావడంతో శ్రీలంక 58–5తో నీరసంగా మారింది.ఆ తర్వాత కమిందు మెండిస్ (50) అర్ధసెంచరీతో జట్టును ఆదుకున్నాడు. అతని పోరాటంతో శ్రీలంక 133–8 వద్ద ఇన్నింగ్స్ ముగించింది. షాహీన్ ఆఫ్రిదీ 3–28తో బౌలింగ్‌లో మెరిశాడు. పాకిస్తాన్ బౌలర్లలో ముఖ్యంగా షాహీన్, శ్రీలంకను పెద్ద స్కోరు చేయకుండా కట్టడి చేశాడు. చివరి ఓవర్లలో శ్రీలంక ఊపును పాక్ బౌలర్లు అడ్డుకోవడంతో వారు స్వల్ప స్కోరుకే పరిమితమయ్యారు. 134 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్తాన్, ఆరంభంలోనే వికెట్లు కోల్పోయి 80–5తో కష్టాల్లో పడింది. శ్రీలంక స్పిన్నర్ వనిందు హసరంగ (2–5) ఒత్తిడి తెచ్చినప్పటికీ, హుస్సేన్ తలత్, మహ్మద్ నవాజ్ జోడీ 58 పరుగుల భాగస్వామ్యంతో జట్టును గట్టెక్కించింది. 40 బంతుల్లో 46 పరుగులు అవసరమైన సమయంలో, నవాజ్ హసరంగ బౌలింగ్‌లో వరుస బౌండరీలు బాదాడు. 17వ ఓవర్‌లో తలత్ మరో రెండు ఫోర్లు కొట్టడంతో లక్ష్యం 24 బంతుల్లో 26 నుంచి 18 బంతుల్లో 14కి తగ్గింది. ఆ తర్వాత నవాజ్ మూడు సిక్సర్లతో మ్యాచ్‌ను ముగించాడు. రెండు ఓవర్లు మిగిలి ఉండగానే పాకిస్తాన్ విజయం సాధించింది. ఈ విజయంతో పాకిస్తాన్ ఆసియా కప్ ఫైనల్‌కు చేరే అవకాశాలను బలోపేతం చేసుకుంది. ఈ ఓటమితో శ్రీలంక ఫైనల్ రేసులో వెనుకబడింది. వారికి ఇప్పుడు ఇతర మ్యాచ్‌ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంది. సూపర్ ఫోర్‌లో ఇప్పటికే భారత్, బంగ్లాదేశ్ తమ తొలి మ్యాచ్‌లలో గెలిచాయి. బుధవారం దుబాయ్‌లో భారత్, బంగ్లాదేశ్ తలపడనున్నాయి. సూపర్ ఫోర్‌లో టాప్–2 జట్లు ఆదివారం జరిగే ఫైనల్లో పోటీపడతాయి.

## ఈడీ ముందు యువీ హాజరు



న్యూఢిల్లీ: ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేసిన కేసుకు సంబంధించి టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యాడు. తన లీగల్ టీమ్‌తో కలిసి ఈడీ కార్యాలయానికి వచ్చిన యువీని ప్రశ్నించిన అధికారులు.. అనంతరం అతని వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. ఇదే కేసుకు సంబంధించి ఇప్పటికే మాజీ క్రికెటర్లు రైనా, ధవన్, ఊతప్పలను ఈడీ అధికారులు ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

## పాక్.. రేసులోనే శ్రీలంకపై విజయం




అబుధాబి: ఆసియాకప్ సూపర్–4లో పాకిస్థాన్ కీలక విజయం అందుకుంది. ఫైనల్ రేసులో నిలవాలంటే శ్రీలంకపై కచ్చితంగా గెలిచి తీరాల్సిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో నెగ్గింది. మంగళవారం జరిగిన ఈ మ్యాచ్‌లో లంక బౌలర్లు ఆఖరి వరకు కట్టడి చేసేందుకు ప్రయత్నించారు. అయితే మహ్మద్ నవాజ్ (38 నాటౌట్), హుస్సేన్ తలత్ (32 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఈ ఓటమితో డిఫెండింగ్ చాంపియన్ శ్రీలంక దాదాపుగా నిష్క్రమించినట్టే. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 20 ఓవర్లలో 8 వికెట్లకు 133 పరుగులు చేసింది. కమిందు మెండిస్ (50), అసలంక (20) మాత్రమే రాణించారు. షహీన్‌కు మూడు.. తలత్, రౌఫ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. పాక్ పేసర్ల జోరుకు పవర్‌ప్లేలోనే టాప్–3 బ్యాటర్లు పెవిలియన్‌కు చేరారు. అయితే కమిందు ఓవైపు వికెట్లు పడుతున్నా ఓపిగ్గా క్రీజులో నిలిచి అర్ధసెంచరీ సాధించాడు. ఏడో వికెట్‌కు కరుణరత్నె (17 నాటౌట్)తో కలిసి 43 పరుగులు జత చేశాడు. ఆ తర్వాత ఛేదనలో పాక్ 18 ఓవర్లలో 5 వికెట్లకు 138 పరుగులు చేసి గెలిచింది. తీక్షణ, హసరంగలకు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా హుస్సేన్ తలత్ నిలిచాడు.మధ్యలో తడబడినా..: ఓపెనర్లు ఫర్హాన్ (24), ఫఖర్ (17) ఇన్నింగ్స్‌ను దీటుగా ఆరంభించి తొలి వికెట్‌కు 45 పరుగులు జోడించారు. అయితే స్పిన్నర్ల ధాటికి ఆరో ఓవర్ నుంచి వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయిన పాక్ 80/5 స్కోరుతో ఒత్తిడిలో పడింది. ఈ దశలో మ్యాచ్ ఇరువైపులా మొగ్గు చూపినట్టయ్యింది. అయితే తలత్, నవాజ్ జోడీ పాక్‌ను ఆదుకుంది. దాదాపు సగం ఓవర్లు ఆడిన వీరు రిస్కీ షాట్లకు వెళ్లకుండా కేవలం సింగిల్స్‌పై దృష్టి సారించారు. ఇక 18 బంతుల్లో 14 రన్స్ కావాల్సిన వేళ నవాజ్ మూడు సిక్సర్లతో చెలరేగి మ్యాచ్‌ను ముగించాడు. ఈ జోడీ ఆరో వికెట్‌కు అజేయంగా 58 పరుగులు జోడించడం విశేషం.

## విశ్రాంతి కోరిన అయ్యర్



లఖ్‌నవూ: భారత్–ఎ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న శ్రేయాస్ అయ్యర్ హఠాత్తుగా జట్టును వీడాడు. మంగళవారం ఆస్ట్రేలియా–ఎతో రెండో అనధికార టెస్ట్‌కు కొద్ది గంటల ముందు అయ్యర్ సారథ్యాన్ని వీడాలన్న నిర్ణయం తీసుకొన్నాడు. దీంతో అతడి స్థానంలో ధ్రువ్ జురెల్‌ను కెప్టెన్‌గా మేనేజ్‌మెంట్ ప్రకటించింది. వెన్నునొప్పి ఇబ్బందిపెడుతున్నందున కొంత విశ్రాంతి అవసరమని..ప్రస్తుతానికి రెడ్‌బాల్ క్రికెట్‌నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని సెలెక్టర్లకు అయ్యర్ లేఖ రాసినట్టు సమాచారం.ఒండో అనధికార టెస్ట్‌లో భారత్–ఎ స్పిన్నర్ మానవ్ సుతార్ (5/93) తిప్పేయడంతో.. తొలి ఇన్నింగ్స్‌లో మొదటిరోజు చివరికి ఆస్ట్రేలియా–ఎ 350/9 స్కోరు చేసింది. టాడ్ మర్ఫీ (29), థోర్న్‌టన్ (10) క్రీజులో ఉన్నారు. జాక్ ఎడ్వర్డ్స్ (88), నాథన్ మెక్‌స్వీనీ (74) అర్ధ శతకాలతో రాణించారు.

## కొడితే..ఫైనల్‌కే నేడు బంగ్లాతో భారత్ మ్యాచ్



%దుబాయ్: ఆసియాక్‌పలో వరుస విజయాలతో దూసుకెళ్తున్న టీమిండియా ఇక ఫైనల్‌పై దృష్టి సారించింది. సూపర్–4లో భాగంగా బుధవారం తమ రెండో మ్యాచ్‌ను బంగ్లాదేశ్‌తో ఆడనుంది. తొలి మ్యాచ్‌లో పాక్‌ను చిత్తు చేసిన సూర్య కుమార్ సేన ఈ పోరులో గెలిస్తే ఫైనల్లో చోటు ఖాయమే. అటు బంగ్లా కూడా శ్రీలంకపై విజయంతో ఆత్మవిశ్వాసంతోనే ఉంది. కానీ గణాంకాలను పరిశీలిస్తే టీమిండియాకు ఇది కూడా ఏకపక్ష మ్యాచ్‌గానే పరిగణించవచ్చు. ఎందుకంటే బంగ్లాతో ఆడిన 17 టీ20ల్లో కేవలం ఒక్కసారి మాత్రమే ఓడింది. అయితే 2015 వన్డే వరల్డ్‌కప్‌లో రోహిత్ వివాదాస్పద నాటౌట్ తర్వాత ఇరు జట్ల మధ్య అంతగా సత్సంబంధాలు లేవు. భారత్‌తో ఆడినప్పుడు పాక్ మాదిరే బంగ్లా ఆటగాళ్లలోనూ కసి కనిపిస్తుంటుంది. అక్కడి అభిమానులు కూడా భారత జట్టును పోటాపోటీ ప్రత్యర్థిగా భావిస్తుంటారు. దీనికి తోడు మాజీ ప్రధాని హసీనాకు ఆశ్రయం ఇవ్వడంతో దౌత్యపరంగానూ రెండు దేశాల మధ్య ఇబ్బందులున్నాయి. అందుకే ఆగస్టులో బంగ్లాతో జరగాల్సిన వన్డే సిరీస్‌ను కూడా బీసీసీఐ వాయిదా వేసుకుంది. ఈ నేపథ్యంలో రెండు జట్ల మధ్య పోరు కూడా ఆసక్తికరంగా సాగే అవకాశం ఉంది. అయితే ఏ విభాగంలో చూసినా ప్రత్యర్థికన్నా భారత జట్టు అత్యంత పటిష్టంగా కనిపిస్తోంది. ఓపెనర్లు అభిషేక్, గిల్ మెరుపు ఇన్నింగ్స్‌తో బౌలర్లకు చెమటలు పట్టిస్తున్నారు. కెప్టెన్ సూర్య క్రీజులో నిలదొక్కుకుంటే భారీ స్కోరు ఖాయమే. అటు శాంసన్, హార్దిక్, దూబే స్థాయికి తగ్గట్టు ఆడాల్సి ఉంది. అలాగే తిలక్.. స్పిన్‌ను ఎదుర్కోవడంలో కాస్త ఇబ్బందిపడుతున్నాడు. ఈ ఏడాది స్పిన్నర్ల ద్వారా ఎదుర్కొన్న 80 బంతుల్లో అతడు 92 పరుగులు మాత్రమే సాధించాడు. బౌలింగ్‌లో బుమ్రా బంతుల్లో పదును తగ్గడం ఆందోళనకరమే అయినా దూబే, హార్దిక్ అండగా ఉంటున్నారు. స్పిన్‌లో కుల్దీప్, వరుణ్, అక్షర్ మరోసారి కీలకం కానున్నారు.గత రికార్డులు ఎలా ఉన్నా భారత్‌ను ఓడించగల సత్తా తమ జట్టుకు ఉందని బంగ్లాదేశ్ కోచ్ సిమన్స్ అంటున్నాడు. అయితే ఈ జట్టు ఎక్కువగా కెప్టెన్ లిట్టన్ దాస్, తౌఫీద్ హ్రిదయ్‌ల బ్యాటింగ్‌పై ఆధారపడి ఉంది. ఒకవేళ భారత్ ముందుగా బ్యాటింగ్‌కు దిగితే మధ్య ఓవర్లలో స్పిన్నర్లు రిషాద్ హుస్సేన్, మెహదీ హసన్‌లతో పాటు డెత్ ఓవర్లలో పేసర్ ముస్తాఫిజుర్ ద్వారా కట్టడి చేయాలనుకుంటోంది. బంగ్లా 150–160 పరుగులను సులువుగానే ఛేదించగలుగుతోంది.%ఖత్‌ఖ్శ్రీవం–2 షశీజూఎ.యజూస్త్రభారత్: అభిషేక్, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ (కెప్టెన్), సంజూ శాంసన్, తిలక్ వర్మ, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, బుమ్రా.బంగ్లాదేశ్: సైఫ్ హసన్, తన్‌జీద్ హసన్, లిట్టన్ దాస్ (కెప్టెన్), తౌహీద్ హ్రిదయ్, షమీమ్, జకెర్ అలీ, మెహదీ హసన్, నసూమ్ అహ్మద్, టస్కిన్ అహ్మద్, తన్‌జీమ్ హసన్, ముస్తాఫిజుర్.

# బిజినెస్



# భారత ఆర్థిక వ్యవస్థలో పెరిగిన వినియోగదారుల విశ్వాసం



భారత్ ఆర్థిక స్థిరత్వం, వినియోగదారుల విశ్వాసాన్ని మరోసారి ప్రతిబింబిస్తూ గ్లోబల్ వేదికపై తన ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. ప్రపంచవ్యాప్తంగా వినియోగదారుల మనోభావాలను అంచనా వేసే %బాజు+-×జూంశీం% ప్రైమరీ కన్స్యూమర్ సెంటిమెంట్ ఇండెక్స్ (%ూజూ×%) ప్రకారం, సెప్టెంబర్ నెలకు భారత్ రెండో స్థానంలో నిలిచింది. గత నెలలో 57.6గా ఉన్న జాతీయ ఇండెక్స్ స్కోర్ ఈ నెలలో 57.0కి స్వల్పంగా తగ్గినప్పటికీ, భారతదేశం తన వినియోగదారుల విశ్వాసంలో స్థిరత్వాన్ని కొనసాగిస్తోంది.ఇది భారత్‌లో నమ్మకమైన ఆర్థిక ప్రగతిని, వినియోగదారుల భద్రతా భావనను ప్రతిబింబిస్తోంది. దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఆదాయం, వ్యయ సామర్థ్యం, భవిష్యత్ ఆర్థిక స్థిరత్వంపై ప్రజలలో నెలకొన్న విశ్వాసం ఇవన్నీ ఈ పురస్కార స్థాయిలో ప్రతిఫలించాయి. గ్లోబల్ అస్థిరత నేపథ్యంలో భారత్ చూపిస్తున్న స్థిరత్వం, అభివృద్ధి పట్ల ఉన్న పట్టుదల, అంతర్జాతీయంగా మరింత ఆదరణ పొందుతున్నాయి.ఆగస్టులో కనిపించిన ఆందోళనలు, వినియోగదారుల విశ్వాసంలో క్షీణత తర్వాత, సెప్టెంబర్‌లో భారతదేశంలో వినియోగదారుల మనోభావం స్థిరపడిందని ఇప్సోస్ ఇండియా %జజూ% సురేష్ రామలింగం అన్నారు. ప్రపంచ సమస్యలు భారతీయ వినియోగదారులపై పెద్దగా ప్రభావం చూపనప్పటికీ, దేశీయ పరిణామాలు విశ్వాసాన్ని పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషించాయన్నారు. సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి వచ్చిన %+ూ% 2.0 సంస్కరణలు వినియోగదారులకు ఊరటనిచ్చే అంశంగా నిలిచాయి. %+ూ% రేట్లను 5%, 18% స్టాండర్డ్ శ్లాబ్‌లుగా సరళీకరించడం ద్వారా, జీవన వ్యయ ఒత్తిడిని ఎదుర్కొంటున్న వినియోగదారులకు ఊరట కల్పించింది. ఉదాహరణకు ప్యాసింజర్ కార్లపై %+ూ% రేటు 28% నుంచి 18%కి తగ్గడం ద్వారా వినియోగదారులు గణనీయమైన సొమ్మును ఆదా చేసుకోవచ్చు. ఈ సంస్కరణలు వినియోగదారులతో పాటు వ్యాపారాలకు కూడా అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి.గ్లోబల్ కన్స్యూమర్ కాన్ఫిడెన్స్ ఇండెక్స్ ప్రకారం సింగపూర్ (54.4), స్వీడన్ (54.4), మలేషియా (54.1), ఆస్ట్రేలియా (53.9), నెదర్లాండ్స్ (52.8), మెక్సికో (52.7), అమెరికా (52.4), ఇండోనేషియా (52.3), బ్రెజిల్ (51.7), పోలాండ్ (50.6), ఐర్లాండ్ (50.0) వంటి 11 దేశాలు 50 పాయింట్లు లేదా అంతకంటే ఎక్కువ స్కోర్ సాధించాయి. అదే సమయంలో ఫ్రాన్స్ (39.9), జపాన్ (37.3), టర్కీ (35.4), హంగరీ (34.7) వంటి నాలుగు దేశాలు 40 పాయింట్ల కంటే తక్కువ స్కోర్ నమోదు చేశాయి.

# వరుసగా మూడో రోజూ నష్టాలే..

## ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..




అమెరికా అధ్యక్షుడు హెచ్1బీ వీసాల విషయంలో తీసుకున్న నిర్ణయం ఐటీ రంగ షేర్లను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోంది. అలాగే డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి బలహీనపడడం, ఇండియన్ ఈక్విటీ మార్కెట్లు ఓవర్ వెయిట్ జోన్‌లో ఉన్నట్టు హెచ్ఎస్‌బీసీ ప్రకటించడంతో మదుపర్లలో ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో సోమ, మంగళ వారాల్లో నష్టాలను చవిచూసిన సూచీలు బుధవారం కూడా అధే దోరణిలో కదలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలను ఎదుర్కొంటున్నాయి మంగళవారం ముగింపు (82, 102)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 400 పాయింట్లకు పైగా కోల్పోయింది. ప్రస్తుతం ఉదయం 10:05 గంటల సమయంలో సెన్సెక్స్ 295 పాయింట్ల నష్టంతో 81, 810 వద్ద కొనసాగుతోంది. మళ్లీ 82 వేల మార్క్ దిగువకు వచ్చేసింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 75 పాయింట్ల నష్టంతో 25, 094 వద్ద కొనసాగుతోంది %సెన్సెక్స్‌లో ఏబీ క్యాపిటల్, కేన్స్ టెక్నాలజీస్, కెనరా బ్యాంక్, మారుతీ సుజుకీ, మాజగాన్ డాక్ షేర్లు లాభాల్లో ఉన్నాయి . అశోక్ లేలాండ్, ఫియోనిక్స్ మిల్స్, భారత్ ఫోర్జ్, కోఫోర్జ్ లిమిటెడ్, కేఈఐ ఇండస్ట్రీస్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 170 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 184 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.70గా ఉంది.

# గర్భిణులకు పారాసిటమల్ డేంజరా?

## డోలో బ్రాండ్ అధినేత ఏమన్నారంటే..




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'టైలెనాల్'పై చేసిన వ్యాఖ్యలు ప్రపంచ వ్యాప్తంగా కలకలం సృష్టిస్తున్నాయి. ప్రెగ్నెన్సీ సమయంలో గర్భిణులు టైలెనాల్ వాడటం వల్ల పుట్టే పిల్లలకు ఆటిజం వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. టైలెనాల్‌ను ఇండియాలో పారాసిటమల్ అని పిలుస్తారు. ప్రపంచ వ్యాప్తంగా నొప్పులు, జ్వరానికి పారాసిటమల్‌ను ఎక్కువగా వాడుతుంటారు. ఇండియాలో క్రోసిన్, కాల్పాల్, డోలో 650 బ్రాండ్లను జనం అధికంగా ఉపయోగిస్తున్నారు. కరోనా సమయంలో డోలో అత్యంత ప్రాచుర్యం పొందింది.డోలో బ్రాండ్ పేరు కాగా.. అందులో వాడే కెమికల్ ఫార్ములా మాత్రం 'పారాసిటమల్'. పారాసిటమల్‌కు ఆటిజానికి సంబంధం ఉందంటూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు డోలో బ్రాండ్‌పై కూడా చర్చకు దారి తీశాయి. ఈ నేపథ్యంలోనే డోలో ట్యాబ్లెట్లు తయారు చేస్తున్న మైక్రో ల్యాబ్స్ కంపెనీ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ దిలిప్ సూరన స్పందించారు. ఓ జాతీయ మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ప్రెగ్నెన్సీ సమయంలో పారాసిటమల్ వాడటం వల్ల పుట్టబోయే పిల్లలకు ఆటిజం వస్తుందనడానికి ఎలాంటి సైంటిఫిక్ ఆధారాలు లేవని అన్నారు.పపంచ ఆరోగ్య సంస్థ కూడా ఈ ప్రచారాన్ని కొట్టిపారేసిందని చెప్పారు. ప్రెగ్నెన్సీ సమయంలో పారాసిటమల్ వాడటం వల్ల పుట్టబోయే పిల్లలకు ఆటిజం వస్తుందనడానికి ఎలాంటి ఆధారాలు లేవని తేల్చి చెప్పిందని అన్నారు. సైంటిస్టులు దీనిపై లోతైన పరిశోధనలు చేశారని, పారాసిటమల్‌కు ఆటిజానికి ఎలాంటి సంబంధం లేదని తేల్చారని చెప్పారు. ప్రెగ్నెన్సీ సమయంలో జ్వరాన్ని నిర్లక్ష్యం చేస్తే తల్లితో పాటు కడుపులోని బిడ్డకు కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉందని అన్నారు. జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే వైద్యం చేయించుకోవాలని సూచించారు.భారతీయ మహిళలు ప్రెగ్నెన్సీ సమయంలో ఎంతో జాగ్రత్తగా ఉంటారని, డాక్టర్లు కూడా సురక్షితమైన మందుల్ని మాత్రమే గర్భిణులకు సూచిస్తున్నారని వెల్లడించారు. పారాసిటమల్‌ను ఎలా పడితే అలా వాడటానికి లేదని, వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే వాడాలని స్పష్టం చేశారు. తమకు తల్లీ,బిడ్డల క్షేమమే ముఖ్యమని అన్నారు.

# విశాఖలో అపోలో జినోమిక్స్ ఇనిస్టిట్యూట్




ముంబై: ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం సహా దేశంలోని తూర్పు, ఉత్తర, సెంట్రల్ ప్రాంతాలకు చెందిన ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో కొత్తగా ఐదు అపోలో జినోమిక్స్ ఇనిస్టిట్యూట్స్‌ను ఏర్పాటు చేయనున్నట్టు అపోలో హాస్పిటల్స్ గ్రూప్ ప్రకటించింది. హైదరాబాద్‌లో ఇప్పటికే ఈ ఇనిస్టిట్యూట్ ఉంది. వీటి ఏర్పాటు వల్ల ప్రధాన క్లినికల్ కేర్ విభాగంలోకి జినోమిక్స్‌ను మరింతగా అనుసంధానం చేయగలుగుతామని పేర్కొంది. విశాఖతో పాటు గువాహటి, భువనేశ్వర్, లఖ్‌నవూ, ఇండోర్‌లలో కూడా ఈ ఇనిస్టిట్యూట్లను ఏర్పాటు చేయనున్నట్టు అపోలో మెడికల్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, హెపటాలజిస్ట్ అనుపమ్ సిబాల్ తెలిపారు. ప్రస్తుతం ముంబై, ఢిల్లీ, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, అహ్మదాబాద్, కోల్‌కతాల్లో 12 ఇనిస్టిట్యూట్స్ పని చేస్తున్నాయి. వివిధ రోగాలు, వాటికి సంబంధించిన పరిస్థితుల అన్వేషణలో జెనెటిక్స్ కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అంతేకాకుండా ఇవి రోగికి వ్యక్తిగత చికిత్సా ప్రణాళికలు తయారు చేసి, మార్గదర్శకం చేయడంలో సహాయకారిగా ఉంటాయన్నారు. ప్రస్తుతం అపోలో జినోమిక్స్ ఇనిస్టిట్యూట్స్ 11 వేల కన్సల్టేషన్ల మైలురాయిని చేరాయని వెల్లడించారు. జినోమిక్ సీక్వెన్సింగ్‌కు రూ.60,000, టార్గెటెడ్ సీక్వెన్సింగ్‌కు రూ.18,000 చార్జి చేస్తున్నట్టు తెలిపారు.

# జీఎస్టీ బూస్ట్..భారత్ వృద్ధి అంచనాలను పెంచిన రేటింగ్ సంస్థలు, సాధ్యమేనా




భారత ఆర్థిక వ్యవస్థకు ఇటీవల కొత్త జీఎస్టీ (%+ూ%) సంస్కరణలు, ఆర్థిక, ద్రవ్య విధానాల సడలింపు దేశ వృద్ధి అంచనాలను ఊపందుకునేలా చేస్తున్నాయి. ఎందుకంటే తాజాగా ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ భారత్ 2025-26 ఆర్థిక సంవత్సరం వృద్ధి అంచనాను 40 బేసిస్ పాయింట్లు పెంచి 6.7%గా నిర్ణయించింది. దీని వెనుక లో కోతలు, ఆదాయపు పన్ను సడలింపు, ప్రభుత్వ పెట్టుబడుల వేగవంతం కీలక కారణాలుగా ఉన్నాయి. కానీ అధిక సుంకం రేట్లు ఎగుమతి రంగంపై ఒత్తిడి తెచ్చే అవకాశం ఉందని %ూజుజణ% ప్రస్తావించింది.మరోవైపు ప్రపంచ క్రెడిట్ రేటింగ్ సంస్థ %ూడ్రూ% గ్లోబల్ భారత %ఖీ%26 వృద్ధి అంచనాను 6.5% వద్ద స్థిరంగా ఉంచింది. దేశీయ డిమాండ్ బలంగా కొనసాగుతుందని, అనుకూలమైన రుతుపవనాలు, ఆదాయపు పన్ను, %+ూ% కోతలు, ప్రభుత్వ పెట్టుబడుల వేగం దీనికి ఊతమిస్తాయని %ూడ్రూ% తెలిపింది.దేశంలో అధిక సుంకం రేట్లు ఎగుమతి రంగంపై ఒత్తిడి తెస్తాయి. కానీ కొత్త జీఎస్టీ సంస్కరణలతో ద్రవ్య ఆర్థిక విధానం సపోర్ట్ చేస్తుందని %ూజుజణ% తన నివేదికలో తెలిపింది. అయితే, 2026-27 ఆర్థిక సంవత్సరం ) కోసం అంచనాను 20 తగ్గించి 6.2%కి నిర్ణయించింది. ఇది కొంత జాగ్రత్తను సూచిస్తుంది. %ూజుజణ% ప్రకారం, 2025 మొదటి భాగంలో ప్రపంచ ఆర్థిక వృద్ధి 3.2%కి చేరుతుంది.

# మూడో రోజూ నష్టాలే..



ముంబై: హెచ్1బీ వీసా ఫీజు పెంపు ఆందోళనల నేపథ్యంలో ఐటీ షేర్లలో అమ్మకాలు, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ కారణంగా ప్రామాణిక ఈక్విటీ సూచీలు వరుసగా మూడో రోజూ నష్టపోయాయి. మంగళవారం ట్రేడింగ్‌లో ఆద్యంతం లాభనష్టాల మధ్య ఊగిసలాడిన సెన్సెక్స్.. చివరికి 57.87 పాయింట్ల నష్టంతో 82,102.10 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సూచీ 594 పాయింట్ల శ్రేణిలో కదలాడింది. కాగా, నిఫ్టీ 32.85 పాయింట్లు కోల్పోయి 25,169.50 వద్ద స్థిరపడింది. ఆటో, ప్రభుత్వ రంగ బ్యాంకుల షేర్లలో కొనుగోళ్లు సూచీల నష్టాలకు కొంత మేర అడ్డుకట్ట వేయగలిగాయి. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 17 నష్టపోయాయి. ట్రెంట్, టెక్ మహీంద్రా షేర్లు 2 శాతానికి పైగా క్షీణించాయి.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006